టెన్త్ క్లాస్ విద్యార్థిని సింధు వరద బాధితులకు తన కిట్టీ బ్యాంకులో వున్న డబ్బులు సి.ఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళం




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

వరద బాధితులకు నిత్యవసర వస్తువులు ఆహారం పంపిణీ చేసిన బిఆర్ఎస్ నేతలు...




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 249 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- బుధవారం 04 సెప్టెంబర్ 2024



## తెలంగాణలో మరో ఐదురోజులు భారీ వర్షాలు..

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 5వ తేదీ నాటికి వాయవ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఈ క్రమంలో మంగళవారం నుంచి రాబోయే ఐదు రోజులు తెలంగాణలో మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, భువనగిరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.






## భారీ వర్షాల,వరదల నేపథ్యంలో జిల్లాలో పర్యటించిన రేవంత్ రెడ్డి

- జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం
- భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది
- సీతారం తండ ముంపు గ్రామాన్ని సందర్శించి బాదితులకు మనోధైర్యాన్ని నింపిన ముఖ్యమంత్రి
- సీతారాం నాయక్ తండ ప్రజలకు అండగా నిలబడ్డ ఎస్సై నాగేష్‌కు అభినందనలు

**మహబూబాబాద్ జిల్లా/మరిపెడ సెప్టెంబర్3(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం పురుషోత్తమాయ గూడెం జాతీయ రహదారి వరదల కారణంగా కొట్టుకుపోయిన రోడ్లను పరిశీలించిన ముఖ్యమంత్రి.ఇండ్లు నష్టపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు. చనిపోయిన వారికి 5 లక్షల నష్టపరిహారం.పది రోజుల వరకు నిత్యావసర సరకులు ఉచితంగా పంపిణీ కుటుంబానికి పది వేల చొప్పున తక్షణ సహాయం.ఆకేరు వాగులో పంటనష్టం అయిన వారికి ఎకరానికి పదివేల చొప్పున ఆర్థిక సహాయం.పశు నష్టం, పంట నష్టం ఇతర వాణిజ్య పంటల నష్టం పై ప్రత్యేక సర్వే నిర్వహించి పరిహారం అందజేస్తాం.ఆకేరు వాగు పొంగి ఇండ్లలోని పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డులు,సర్టిఫికెట్లు తడిచిపోయినందున ఒకే ఎఫ్.ఐ.ఆర్ దాఖలు చేసి అందరికి నూతన కార్డులు, సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆదేశాలు.ఆకేరు ప్రవాహం నీటి నియంత్రణ పై శాస్త్రీయంగా అంచనా వేసి నూతన వంతెనను నిర్మించాలని సంబంధిత అధికారులకు ఆదేశం,జిల్లాలో 28 సెంటిమీటర్ల వర్షం కురిసినప్పటికీ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు.అయినా ప్రాణ నష్టం జరగడం బాధాకరమన్నారు,జిల్లాలో 4గురు చనిపోయారు.అందులో ఇద్దరు ఈ జిల్లా వాసులు, మరో ఇద్దరు ఖమ్మం జిల్లా వాసులు మహబూబాబాద్ జిల్లాలో సుమారు 30 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 680 మందికి పునరావాసం కల్పించాం.సీతారామతండా లో వరద సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డ ఎస్సై నగేష్ కి అభినందనలు.చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తాం.ఆకేరు వాగు వరద బారిన పడుతున్న 3 తండాలను సురక్షితమైన ప్రాంతానికు తరలించాలని వివరాలు 2లో



## భారీ విరాళం ప్రకటించిన ఎన్టీఆర్, విశ్వక్‌సేన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలుగు రాష్ట్రాలకు యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ విరాళం ప్రకటించారు. తెలంగాణకు రూ.50 లక్షలు, ఏపీకి రూ.50 లక్షలను ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేస్తున్నట్లు మంగళవారం ట్వీట్ చేశారు. భారీ వర్షాల వల్ల తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న బీభత్సం నన్ను ఎంతగానో కలచివేసింది. ఈ విపత్తు నుంచి తెలుగు ప్రజలు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను. అని ఎన్టీఆర్ తెలిపారు. మరోవైపు టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్ కూడా ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.5 లక్షలు విరాళం అందజేశారు..

## పార్టీ కార్యకర్తగా నా వంతు సాయం చేస్తా..:ఎంపీ ఈటల



**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):**వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా సహకారం అందించాలని డిమాండ్ చేసిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్..ఇండ్లను కోల్పోయినవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయించాలన్నారు. వర్షాలు, వరదల కారణంగా పలు జిల్లాల్లో పంటలకు నష్టం జరిగిందని, రైతులు ఆర్థికంగా నష్టపోయారని, వీరిని ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. నష్టపోయిన పంటలకు పరిహారాన్ని చెల్లించాలన్నారు. ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో దెబ్బతిన్నదని గుర్తుచేశారు.చాలా కుటుంబాలు కట్టుబట్టలతో రోడ్డు మీద పడ్డాయని, వారిని ఆదుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. ఇలాంటి కష్ట సమయాల్లో అండగా ఉండాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని తెలిపారు. భారీ వర్షాలతో అతలాకుతలమైన ప్రజలకు బీజేపీకి అండగా నిలుస్తుందని, పార్టీ కార్యకర్తగా తన వంతు సాయం అందిస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందని, రాజకీయాలకు సంబంధం లేకుండా ఈ సహకారం ఉంటుందన్నారు.



## ప్రజలకు అండగా ఉండటమే తప్పా? ఎమ్మెల్యే కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రజలకు సేవ చేయటం చేతకాదు...సేవ చేసే వాళ్లపై మాత్రం దాడి చేయటం సిగ్గు చేటు అని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మండిపడ్డారు. దాడికి గురైన పార్టీ సీనియర్ నేతలతో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఖమ్మంలో బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ గుండాల దాడిని మంగళవారం తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్, సబితా ఇంద్రారెడ్డి, జగదీష్ రెడ్డి వాహనాలపై దాడి కాంగ్రెస్ అసహనానికి నిదర్శనం అన్నారు. ప్రజలకు సాయం చేయటం చేతగాక...సాయం చేస్తున్న వాళ్లను చూసి ఓర్వలేకే ఈ దాడిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే వారికి అండగా ఉండటమే తప్పా? అని ప్రశ్నించారు. ఈ దాడికి సీఎం సహా, ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఎన్ని దాడులు చేసినా సరే...ప్రజల వద్ద బీఆర్ఎస్ శ్రేణులను వెళ్లకుండా ఆపలేరన్నారు. దాడులకు బెదరం... బీఆర్ఎస్ కు ఇలాంటి దాడులు కొత్త కాదు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేత గాని, దద్దమ్మ పాలనను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయం అన్నారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నేతలను అభినందించారు.**పోలీసులకు అభినందనలు..** అచ్చంపేటలోని డిండి కెనాల్‌లో చిక్కుకుపోయిన 10 మంది గిరిజనుల్లో ముగ్గురు చిన్నారులు, ఒక మహిళను కాపాడిన పోలీసులకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. దాదాపు మూడు రోజుల క్రితం వరదల్లో చిక్కుకుపోయిన ఈ పది మందిని రక్షించే విషయంలో కాంగ్రెస్ సర్కార్ అలసత్వం ప్రదర్శించిందన్నారు. సరైన సమయంలో హెలికాప్టర్లు తెప్పించి ఉంటే వారందరినీ ఒక్కరోజులోనే రక్షించగలిగే వారని, కానీ ఈ అహంకారపూరిత ముఖ్యమంత్రి మాత్రం ఆ గిరిజనులను రక్షించేందుకు ఎలాంటి ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. పోలీసులే కష్టపడి వారిని రక్షించారన్నారు. తెలంగాణలో వరద బాధితులను రక్షించేందుకు హెలికాప్టర్ల అవసరం లేదని ప్రభుత్వం చెబుతోందని, అంటే ఈ పదిమంది గిరిజన బిడ్డలను రక్షించేందుకు హెలికాప్టర్లు అవసరం లేదని ప్రభుత్వం అనుకుందా? మీ నాయకుల పుట్టిన రోజులకు, మీ ఎమ్మెల్యేలు ప్రయాణించేందుకు హెలికాప్టర్లు ఉంటాయి గానీ పేద గిరిజనులను రక్షించేందుకు మాత్రం హెలికాప్టర్లు ఎందుకు అంటారా? అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత లెక్క లేకుండా పోయిందా? ప్రజలు ఆపదలో ఉంటే ఈ ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు.**సీఎం పర్యటనతో వరద బాధితులకు ఒరిగింది శూన్యం..**భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు భరోసా కల్పించటంలో సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు రోజుల పాటు పర్యటించినప్పటికీ బాధితులకు పైసా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో వరద బాధితులంతా తమను ఆదుకుంటారని ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కానీ వారికి నిరాశ తప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల పర్యటన లో ఎంత మందికి సాయం చేశారో...ఎన్ని కుటుంబాలను ఆదుకున్నారో వివరాలు వెల్లడించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. "సీఎం రెండు రోజుల పర్యటనతో ప్రజలకు ఒరిగింది శూన్యం. బాధితుల కష్టాలు తీరలేదు. వరద బాధిత ప్రాంతాల్లో పరిస్థితి మారలేదు. లక్షల్లో బాధితులుంటే..వందల్లో కూడా సాయం చేయలేదు" అని అన్నారు. వరదల వల్ల సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబాల్లోని చిన్న పిల్లలకు కనీసం పాలు, బాధితులకు తాగునీరు, భోజన వసతి కల్పించడంలో కూడా విఫలమయ్యారన్నారు.లక్షల ఎకరాల పంట నష్టం వాటిల్లితే...రైతులకు కనీసం పైసా కూడా పరిహారం అందించలేదని మండిపడ్డారు. ప్రజలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలితే తూతూ మంత్రంగా పదివేలు ప్రకటిస్తారా అంటూ ప్రశ్నించారు. పీఆర్ స్టంట్లతో కాలం గడుపుతామంటే కుదరదని హెచ్చరించారు. బాధితుల కన్నీళ్లు తుడవాల్సిన సీఎం వారిని దరిదాపుల్లోకి కూడా రానీయకుండా వివరాలు 2లో

## ఇంకా బెజవాడను వీడని వరద నీరు

**విజయవాడ, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ పట్టణం ఇంకా వరదలోనే మగ్గుతోంది. గత రెండు రోజుల కంటే ఈరోజు కాస్త వరద తగ్గుముఖం పట్టినప్పటికీ.. పూర్తిగా వరద నుండి ఇంకా కోలుకోలేదు.వరద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్ ఎప్పటికప్పుడు బాధితులకు అందిస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. వరద ప్రాంతాల్లో పర్యటించి బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన చంద్రబాబు నాయుడు కాన్వాయ్ వరద నీటి వల్ల మధ్యలోనే ఆగిపోవాల్సి వచ్చింది. దీంతో సీఎం కాలినడకన వరదలోనే వివిధ ప్రాంతాల్లోని బాధితులను కలసి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. కాగా సీఎంకు, అధికారులకు ఎవరికీ మధ్యాహ్న భోజన విరామ సమయం లేకుండానే ఈ పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటన అనంతరం సీఎం తాత్కాలిక సచివాలయ ఆఫీస్ లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.



## తెలంగాణ విద్యారంగంలో పెను మార్పులు..

- సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలో విద్యా కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీ కోసం ఈ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. చైర్మన్ సహా ముగ్గురు సభ్యులతో కమిషన్ ఏర్పాటైంది. అతి త్వరలోనే చైర్మన్‌ను, కమిషన్‌ను సభ్యులను నియమించనుంది. చైర్మన్, సభ్యులు రెండేండ్ల పాటు ఈ పదవుల్లో కొనసాగనున్నారు.రాష్ట్రంలో విద్యారంగంలో మార్పులు తీసుకురావడంతో పాటు బలోపేతంపై దృష్టి పెట్టనున్నారు. కాగా, రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నామని.. అందులో భాగంగానే విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే విద్యకు బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు చేసినట్లు తెలిపారు. తాను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇద్దరం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నామని, కచ్చితంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తామని రేవంత్ తెలిపారు.

## సీరోల్ ఎస్సై నగేష్‌ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



**మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** భారీ వర్షం ధాటికి మరిపెడ మండలంలోని సీతారాం తండాను వరద ముంచెత్తింది. దీంతో సమాచారం అందుకున్న సీరోల్ ఎస్సై నగేష్ నగేష్ తన సిబ్బందితో వెళ్ళి ప్రజలను ఎత్తైన ప్రదేశంలోకి తరలించడంతో పాటు ఓ వృద్ధురాలిని స్వయంగా ఎస్సై నగేష్ జోలె కట్టి ఎత్తుకొని వెళ్ళారు. ఎస్సై చూపిన ప్రతిభ, ధైర్య సాహసాలకు ఎస్సై నగేష్‌ను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

## వరద బాధితులకు నిత్యవసర వస్తువులు ఆహారం పంపిణీ చేసిన బిఆర్ఎస్ నేతలు...





**ఖమ్మం జిల్లా, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్ రెడ్డి,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామా నాగేశ్వర రావు, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కె.పి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు మరియు బీఆర్ఎస్ నాయకుల బృందం. వరద బాధితులకు ఆహారం, నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.

## టెన్త్ క్లాస్ విద్యార్థిని సింధు వరద బాధితులకు తన కిట్టీ బ్యాంకులో వున్న డబ్బులు సి.ఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళం



**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన పదో తరగతి విద్యార్థిని ముత్యాల సాయి సింధు వరద సహాయక కార్యక్రమాల కోసం తన ఔదార్యాన్ని చాటుకున్నారు. వరదల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలవడానికి తన కిట్టీ బ్యాంకులో పొదుపు చేసుకున్న మూడు వేల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందించారు. మహబూబాబాద్ కలెక్టరేట్ లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసి ఈ సహాయాన్ని అందజేయగా ముఖ్యమంత్రి ఆ అమ్మాయిని అభినందించారు.

## ప్రజలకు అండగా ఉండటమే తప్పా? ఎమ్మెల్యే కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రచార రథంపై ఊరేగటమేమిటంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి తమ బాధలు చెప్పాలనుకున్న ఆడబిడ్డల ఆర్థనాదాలు కూడా వినకుండా వెళ్లిపోయిన మనసు లేని ముఖ్యమంత్రిని చూసి ప్రజలు అసహించుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో అడుగడుగునా ప్రజల్లో కనిపించిన కట్టలు తెంచుకున్న ఆగ్రహం మీ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపించిందన్నారు. సీఎంను కలిసి బాధ చెప్పుకుందామని ప్రయత్నించిన వారిని భద్రతా సిబ్బంది లాగిపారేయడం, లాఠీలు ఝుళిపించడం అత్యంత దారుణమని కేటీఆర్ అన్నారు. భారీ వర్షాలు, వరదలతో ప్రజలంతా ఆగమైన 24 గంటలకు సీఎం మొద్దు నిద్ర వీడారన్నారు. ఏదో మొక్కుబడిగా వచ్చి వెళ్లారే తప్ప బాధితుల కష్టాలు తీర్చలేదని ధ్వజమెత్తారు. ప్రజల కన్నీళ్లు తుడవాల్సింది పోయి సాయం చేద్దామని వచ్చిన బీఆర్ఎస్ నేతలపై దాడిచేయడం అధికారపక్షం చేతకానితనానికి నిదర్శనమన్నారు. ప్రజల గోడు వినని ముఖ్యమంత్రి పర్యటించినా.. పర్యటించకపోయినా ఒక్కటే. ఈ పరిపాలనా వైఫల్యం కాంగ్రెస్ ఎల్లకాలం వెంటాడుతుందన్నారు. కచ్చితంగా చేతగాని, అసమర్థత సీఎం కు ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు.

# హైడ్రా ఆదేశాలతో అమీన్‌పూర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

- ఐలాపూర్ తండా సర్వే నం 119, అమీన్‌పూర్ పట్టణం సర్వే నం 462లో కూల్చివేతలు

**సంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి ) :** సంగారెడ్డి జిల్లా, అమీన్ పూర్ మండలం ఐలాపూర్ తండా సర్వే నంబర్ 119 ప్రభుత్వ భూమిలో విక్రయిస్తున్న ప్లాట్లు, నిర్మాణాలను హైడ్రా అధికారులు తొలగించారు. దాదాపు 20 ఎకరాల్లో ప్లాట్లు చేసినట్లు గుర్తించిన అమీన్ పూర్ తహసీల్దారు, అధికారులు నిర్మాణంలో ఉన్న ఇళ్లు, సరిహద్దు రాళ్లు తొలగించి ప్రభుత్వ భూమి బోర్డు పెట్టారు.అమీన్ పూర్ పట్టణ పరిధిలోని సర్వే నెంబర్ 462 లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూడా హైడ్రా అధికారుల ఆదేశాలతో కూల్చివేశారు. హైడ్రా యొక్క చర్యలను ప్రజలు స్వాగతిస్తూ అక్రమార్కులు ఇలాంటి నిర్మాణాలు



ఎన్ని ఉన్నా అన్నింటినీ నివారించి కూల్చి వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కూల్చివేతలు మొత్తం హైడ్రా అధికారుల ఆదేశాల మేరకు రెవిన్యూ సిబ్బంది, పోలీస్ శాఖ బందోబస్తు మధ్య జరిపారు. ప్రజల ఫిర్యాదుతో హైడ్రా దృష్టికి వచ్చిన ఈ అంశం రెవిన్యూ ఇన్స్పెక్టర్ విచారణలో నిజమని తేలడంతో అధికారులు



కూల్చివేతలు జరిపారు. అలాగే ఆక్రమణ చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముఖ్యంగా ప్రజలు అమాయకంగా మోసపూరిత మాటలు నమ్మి ప్రభుత్వ భూముల్లో, చెరువు శిఖం, ఎఫ్ టి ల్, బఫర్ జోన్లలో వేసే ప్లాట్లను కొని మోసపోవద్దని అధికారులు కోరుతున్నారు.

# హైదరాబాద్‌లో మూడు దేశాలు పాల్గొనే ప్రతిష్టాత్మక ఇంటర్ కాంటినెంటల్ కప్

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** (4వ ఎడిషన్) 2024 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతోన్న టోర్నమెంట్‌లో ఇండియాతో పాటు మారిషస్, సిరియా దేశాల జట్లు తలపడతాయి. ఇండియా, మారిషస్‌ల మధ్య తొలి మ్యాచ్ ఓపెనింగ్ సెర్మనీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.ఇండియా, సిరియా, మారిషస్ దేశాల జరిగే ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య నిర్ణయించడం పట్ల ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ క్రీడాభిమానులు, ముఖ్యంగా హైదరాబాద్ ఫుట్‌బాల్ ప్రియుల తరపున ఆటగాళ్లకు ముఖ్యమంత్రి స్వాగతం పలికారు. హైదరాబాద్‌ను దేశ క్రీడా రాజధానిగా మార్చాలన్న తమ ప్రభుత్వ ప్రయత్నమని వివరించారు. టోర్నమెంట్‌ను ప్రారంభించిన అన్ని




జట్ల ఆటగాళ్లకు సీఎం శుభాకాంక్షలు తెలియజేశారు.మూడు జట్ల మధ్య మూడు మ్యాచులు (రౌండ్ రాబిన్ ఫార్మేట్) జరగనుండగా, సెప్టెంబర్ 6న మారిషస్ వర్సెస్ సిరియా, 9 వ తేదీన ఇండియా వర్సెస్ సిరియా జట్లు తలపడనున్నాయి. ఇంటర్ కాంటినెంటల్ కప్ 2024 ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రి



పొన్నం ప్రభాకర్, క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఆల్ ఇండియా ఫుట్ బాల్ ఫెడరేషన్ అధ్యక్షుడు కల్యాణ్ చౌబే, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల,వరదల నేపథ్యంలో జిల్లాలో పర్యటించిన రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్‌ను ఆదేశించారు.. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి పదివేల సాయం జాతీయ విపత్తు గా ప్రకటించాలని ప్రధాని కి లేఖ రాశాం జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్రానికి రావాలని ప్రధానమంత్రి ని కోరుతున్నాం వరదతో చేరిన బురదను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి.దోమల నివారణ చర్యలు తీసుకోవాలి..నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుంచి అధికారులను రప్పించుకోవాలి. కూలిపోయిన విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్ధరించాలి.వరద ప్రమాద ప్రాంతాలు, ప్రమాదానికి కారణాలు, వాటిని ఎదుర్కొన్న తీరుపై బ్లూబుక్ ను తయారు చేసుకోవాలి వాటిని కలెక్టరేట్లలో ఉంచాలని హైడ్రా తరహా లో జిల్లా లో ఒక వ్యవస్థ ను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలి.చెరువులను ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం.చెరువు ల ఆక్రమణలపైన రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతాం చెరువుల ఆక్రమణలో ఎంతటి వారున్నా వదిలి పెట్టం. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలి.చెరువులు, నాలాల ఆక్రమణల జాబితా సిద్ధం చేయాలి.అక్రమ నిర్మణాల వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయి. ఆక్రమణల తొలగింపునకు పక్కా ప్రణాళిక స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు వరద బాధితులకు సాయం కోసం ముందు కు రావాలి, ఎడతెరిపి లేని వర్షాలు వరద బీభత్సం తీవ్ర నష్టం మిగిల్చిందని ప్రధాని నరేంద్ర మోదీ ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి అందించాలని తక్షణ సహాయము అందించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భూములు కుంటలు చెరువులను యధేచ్ఛగా కబ్జా చేసిన భూ కబ్జాదారుల పై చర్యలు తీసుకుంటాం.జల ప్రలయంలో మృతి చెందిన ప్రతి ఒక్కరికీ 5 లక్షల రూపాయల పరిహారంఅందిస్తాం.పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగులో మృతి చెందిన తండ్రి కూతురు కుటుంబానికి



ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తాం.వరద ప్రవాహంలో సర్వం కోల్పోయిన మూడు తండాలకు చెందిన ప్రజలకు సురక్షిత ప్రాంతంలో ఒకే చోట కాలనీ రూపంలో ఇల్లు నిర్మిస్థాం.వరదల్లో మృతి చెందిన పశువులకు 50 వేల రూపాయలు మేకలు గొర్రెలకు నష్టపరిహారం అందిస్తాం వరద ప్రవాహంలో 30 వేల ఎకరాలలో పంటల నష్టం జరిగిందని ప్రతి ఎకరాకు పదివేల రూపాయల పంట పరిహారం అందిస్తాం.ధ్వంసమైన రహదారులు ఇల్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సహాయాన్ని అందిస్తాం.హైదరాబాద్ లో హైడ్రా తరహా ప్రక్రియను మహబూబాబాద్ లో కూడా అమలు అమలు చేస్తామన్నారు, వరద బాధితుల కోసం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఒక్కరోజు మూలవేతనాన్ని విరాళంగా ఇవ్వడం హర్షించదగ్గ విషయం మన్నారు.మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఏడవ తరగతి విద్యార్థిని సాయి సింధు, తన కిట్టి బ్యాంక్ బ్యాలెన్స్ 3వెలు ముఖ్యమంత్రి సహాయనిధి, వరద బాధితుల సహాయార్థం అందజేశారు.రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. భారీ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురి అయిన రైల్వే ప్రయాణీకులు 17వందల మందిని సురక్షిత ప్రాంతాలకు పంపి వారికి కావాల్సిన ఆహారం, వసతి అందించి జిల్లాలో ఆస్తి,ప్రాణ నష్టం తగ్గించిన అధికంగా లేకుండా ముందస్తు ప్రణాలికలతో పనిచేసిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు, వరదలు కారణంగా నష్ట పోయిన వారి వివరాలు తెలుసుకుంటూ క్షేత్ర స్థాయిలో ఆదేశాలు జారీ చేస్తూ, నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి జిల్లా పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర గ్రామీణ మంచినీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ విపత్తులు సంబవించినపుడు నష్ట నివారణ కోసం ప్రత్యేక అన్ని విభాగాలతో ప్రత్యేక కో ఆర్డినేషన్ కమిటీ నియమించాలన్నారు. జిల్లా లో జరిగిన ప్రాణ,పశు,ఆస్తి,పంట, రోడ్లు,చెరువులు నష్టం యొక్క పూర్తి వివరాలు సేకరించాలన్నారు. జిల్లా లో వర్షాల కారణంగా ముందస్తు ప్రణాలికలతో పనిచేసిన వారి సేవలు మరువలేనివి అన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, విప్ డాక్టర్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, సంబంధిత అధికారులు. పాల్గొన్నారు.

## ఖమ్మం సీపీకి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

**ఖమ్మం, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** మున్నేరు వరదలో చిక్కుకుపోయిన బాధితులను పరామర్శించేందుకు వచ్చిన మాజీ మంత్రులకు ఖమ్మంలో అనూహ్య పరిణామం ఎదురైన విషయం తెలిసిందే.బొక్కలగడ్డ, వెంకటేశ్వర్ నగర్, పద్మావతి నగర్‌లో మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావులు పర్యటించి బాధితులను పరామర్శించారు. ఈ సమయంలో కొందరు మాజీ మంత్రుల వాహనాలపై రాళ్లు విసిరారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. అక్కడే ఉన్న పోలీసులు రంగ ప్రవేశం చేసి సమస్యను సద్దుమణిగించారు. అనంతరం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడతో కలిసి ఖమ్మం పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బీసీ కులగణన చేపట్టి తీరాల్సిందే..

**● బీసీ ఉద్యమానికి బీఆర్ఎస్ నాయకుల మద్దతు ● బిఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజనీకాంత్ ముదిరాజ్**




**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి సభలో హామీ ఇచ్చినట్టుగా బిసి డిక్లరేషన్ అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజనీకాంత్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బీసీలుకు 42% రిజర్వేషన్లు పెంచాలని కోరుతూ.. రజక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపపర్తి కుమార్ గాద్దే చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు ప్రకటించారు. బాల సముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మృతి వనం వద్ద దీక్ష చేస్తున్న కుమార్ కు బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజనీకాంత్ ముదిరాజ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పులి రజనీకాంత్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా 42% బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోపే బీసీల కుల గణన చేపట్టాలని కోరారు. బడ్జెట్లో 20000 కోట్లు కేటాయించకపోవడం బీసీలకు అన్యాయం చేయడమే అన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ సైతం బీసీలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సైతం బీసీలకు 10 లక్షల కోట్లు బడ్జెట్లో కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్య రాజకీయ ఉద్యోగ రంగాల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీ నారాయణ, సాయిని రాజేందర్, క్రాంతికుమార్, సురేష్, నాయకులు జానకిరాములు, శ్రీనివాస్, రమేష్ చారి, మహేష్, భీమ్ రాజు, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# జాతీయ పోషకాహార వారోత్సవం సందర్భంగా విద్యార్థులకు పండ్లు బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీ...




**సుల్తానాబాద్, సెప్టెంబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ పోషకాహార వారోత్సవాల సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన అనంతరం 100 మంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు మరియు పల్లి పట్టీలను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం 1982వ సంవత్సరంలో పోషకాహార బోర్డు నెలగొల్పి ప్రభుత్వ మహిళ, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా ప్రతి సంవత్సరం జాతీయ పోషకాహార వారోత్సవాన్ని సెప్టెంబరు 1 నుండి 7 వరకు జరుపుకుంటారని తెలిపారు. ఇంజన్ నడపడానికి పెట్రోల్ ఎంత అవసరమో మన శరీరం పనిచేయడానికి ఆహారం కూడా అంతే అవసరమని శరీరంలోని అన్ని వ్యవస్థలు సరిగ్గా పనిచేయడానికి శరీరానికి అవసరమైన పోషకాహారాన్ని పొందడం చాలా ముఖ్యమని పలు రకాల కారణాల వలన పెద్ద సంఖ్యలో ప్రజలు ముఖ్యంగా చిన్న పిల్లలు, విద్యార్థులు అవసరమైన మొత్తంలో పోషకాహారాన్ని తీసుకోలేకపోతున్నారని అందువలన పోషకాహార లోపాన్ని తగ్గించి వారికి ఉన్నత విద్యను అందించడమనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం కూడా పౌష్టికాహారంపై ప్రాముఖ్యత, అవగాహన కల్పిస్తున్నారని అందుకోసం ప్రజలు ఆహారంలో ముఖ్యమైన పోషకాలు విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు, క్రొవ్వులు, నీరు, కార్బోహైడ్రేట్లు వంటి వాటిని తీసుకోవాలని తద్వారా ఆరోగ్యకరమైన బరువు, రోగ నిరోధక శక్తి పెరగడం, ఎక్కువ కాలం యవ్వనంగా ఉండడం, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం రాకుండా ఎదుర్కోవడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వలన మనిషి జీవిత కాలాన్ని పెంచుతుందని అందువలన దేశంలోని ప్రతి బిడ్డ, పౌరుడు సరైన పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్మించడం జాతీయ పోషకాహార వారోత్సవాల యొక్క ముఖ్య లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబమూర్తి, నాగమల్ల ప్రశాంత్ కుమార్, చకిలం వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, ఉమారాణి, లక్ష్మణ్, తిరుపతిరావు, సుమలత, వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాపురం రోడ్డుకు మరమ్మతులు చేసి నర్సంపేట బస్సులను పునరుద్ధరించండి

**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు తొర్రూరు నర్సంపేట రోడ్డులో గల అమ్మాపురం వాగుపై వేసిన వంతెన భారీ వరదలకు 75% రోడ్డు కొట్టుకు పోగా ఆర్టీసీ బస్సులతో పాటు భారీ వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. గత సంవత్సరం వర్షాకాలంలో కూడా ఇదే పరిస్థితి నెలకొన్నప్పటికీ ఈ వంతెనను మరో వర్షాకాలం వచ్చే సమయానికి ఎత్తును పెంచాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం రోడ్డు మరమ్మత్తుల కొరకు అమ్మా పురంలో గల గ్రానైట్ రాయి ప్రాంతం నుండి టిప్పర్ల ద్వారా బండరాళ్లతోపాటు మొరాన్ని పోయించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. తొర్రూర్ నుండి నర్సంపేట,మహబూబాబాద్ లకు రహదారులు పూర్తిగా ధ్వంసం కావడంతో రాకపోకలు నిలిచిపోయి ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి ఈ రహదారులను పునరుద్ధరించాలని కోరుతున్నారు.



# వరద బాధితులను అన్ని విధాల ఆదుకోవాలి

**● బికేయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు**



**హనుమకొండ ప్రతినిధి:సెప్టెంబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** భారీ వర్షాలు వరదల బీభత్సంతో కష్టాల పాలైన వారందరిని అన్ని విధాల ఆదుకోవాలని బి కే యం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వలన లోతట్టు ప్రాంతాలకు నీరు వచ్చి పలు కాలనీలు, గ్రామాలు జల మైనాయని ,అనేక ఇండ్లు కూలిపోయి సర్వస్వం కోల్పోయిన వారిబాధలువర్ణనాతీతమన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని శ్రమజీవులు అయినా వ్యవసాయ కూలీలు, చేనేత తదితర చేతి వృత్తుల వారు, భవన నిర్మాణ కార్మికులు, చిరు వ్యాపారులు మొదలైన వారంతాపనులు లేక అవస్థలుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణలో వరదల బీభత్సాన్ని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణ సహాయంగా రూ. రెండు వేల కోట్లు అందించాలన్నారు.రాష్ట్రప్రభుత్వంతక్షణసహాయంగా ప్రతిబాధితకుటుంబానికి 50 కిలోల బియ్యం, రూ25వేలఆర్థికసహాయంఅందించాలన్నారుదెబ్బతిన్న పంట పొలాలను సర్వే చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, ఇండ్లు కోల్పోయిన వారికి ఇల్లు నిర్మించాలని ,భారీ వర్షాల వలన ప్రమాదాలకు గురై చనిపోయిన కుటుంబాల వారికి రూ.20 లక్షలు ఎక్స్గ్రేషియో ఇవ్వాలన్నారు. డ్రైనేజీల, రోడ్ల మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వరదల నివారణకు శాశ్వతనివారణచర్యలు చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళికరూపొందించి అమలు జరపాలని వెంకట్రాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్ట్



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** గత సంవత్సరం 2023 లో నమోదైన హత్యాయత్నం కేసులో నిందితుడు బలుస్కోరి వినయ్ ఏ రిచ్ అరెస్టు. 2023 డిసెంబర్లో జల్లి అక్షయ్ కుమార్ ఆర్/ఓ హసన్ పర్తి అనే వ్యక్తిని, నిందితుడు బలుసు కోరి వినయ్ ఏ రిచ్ ఫోన్ చేసి రోడ్డుకు రమ్మని పిలిచి వైన్ షాప్ దగ్గర బీర్లు తీసుకొని తాగమని బలవంతం చేయగా అందుకు నిరాకరించిన అక్షయ్ కుమార్ ను ఇష్టం వచ్చినట్టు కొడుతూ ముఖంపై కొట్టగా రక్త కాయం కాగా, గాయమును కడుగుకునుటకు అక్షయ్ కుమార్ చికెన్ సెంటర్ దగ్గర్లో గల నల్ల దగ్గరికి వెళ్ళగా వెంటనే చికెన్ సెంటర్లో గల కత్తులను తీసుకొని అక్షయ్ కుమార్ పై హత్యాయత్నం చేయగా అట్టి హత్యాయత్నాన్ని అడ్డుకున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడుపుతున్న తుమ్మ లక్ష్మణ్ మరియు అతని భార్య లక్ష్మీ లను అదేవిధంగా అక్కడ బజ్జీలు తినడానికి వచ్చిన పూనం సురేష్ ను, చికెన్ సెంటర్ యజమాని అమీరుద్దీన్ ను విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచినాడని ఫిర్యాదుపై నిందితుడు బలుస్కూరి వినయ్ ఏ రిచ్ పై హత్యాయత్నం కేసు నమోదు చేయడం జరిగింది. అప్పటినుండి నిందితుడు పోలీసుల నుండి తప్పించుకుంటూ తిరుగుతుండగా ఈరోజు నమ్మదగిన సమాచారం మేరకు నిండితూన్ని అరెస్ట్ చేసి, అతను హత్యాయత్నానికి ఉపయోగించిన కత్తిని సీజ్ చేయడం జరిగింది. నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్ కి పంపడం జరిగింది.

# మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




**వరంగల్ ప్రతినిధి: సెప్టెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని, మట్టి విగ్రహాలనే ప్రతిష్టించేలా అందరిని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్యావరణం పై అవగహన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాన్నీ కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుచున్నాయని, అందుచే కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తం గా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా పర్యావరణ సందేశాతో ప్రదర్శన, ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు కాలుష్య నియంత్రణ మండలి సిద్ధమౌతుందన్నారు. చెరువుల్లో మట్టి మేటలను తొలిగించటానికి, చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని, మట్టి తో వినాయక విగ్రహాలు తయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, జిడబ్ల్యూ ఎంసీ ఆదనవు కమిషనర్ రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సంఘటన ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




**తోరూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదు నుండి తొర్రూర్ వస్తున్న పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు వావిలాల వద్ద బస్సును లారీ ఢీకొన్న సంఘటన స్థలాన్ని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో పాటు కాంగ్రెస్ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు స్థలాన్ని పరిశీలించారు. బాధితులను పరామర్శించారు క్షతగాత్రులను సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా ఆసుపత్రిలోని వైద్యులు అందు బాటులో లేకపోవడంతో తక్షణమే సస్పెండ్ చేయాలని సెల్ఫోన్ ద్వారా జిల్లాకలెక్టర్ ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచించారు.

# దర్గా ఉత్సవాలలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**హనుమకొండ ప్రతినిధి: సెప్టెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ దర్గా ఉత్సవాలుగా పేరుగాంచిన దర్గా కాజీపేట లోని హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బియబాని దర్గా ఉత్సవాలలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుండి దర్గా కాజీపేట లోని దర్గాకు వచ్చిన స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు దర్గా పీఠాధిపతి సయ్యద్ షా గులాం అఫ్జల్ బియబాని ( ఖుస్రూ పాషా)లు ఘనంగా స్వాగతం పలికారు. దర్గాను దర్శించుకున్న స్పీకర్ ప్రసాద్ కుమార్ పీఠాధిపతి ఖుస్రూ పాషా, ఇతర ప్రముఖులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్పీకర్ తో పాటు దర్గాను దర్శించుకున్న ప్రముఖులలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, తదితరులు ఉన్నారు. జిల్లా యంత్రాంగం తరపున స్పీకర్ ప్రసాద్ కుమార్ కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో వెంకటేష్ పుష్ప గుచ్చాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు.

# నేడు గట్రావుపల్లిలో నిర్వహించే మెడికల్ క్యాంపును విజయవంతం చేయండి

**- ఓరియంట్ సిమెంట్ అధికారులు వెల్లడి**

**కాసిపేట మండల ప్రతినిధి, సెప్టెంబర్ 3 (పిసి డబ్ల్యూ న్యూస్):** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని గిరిజన ప్రాంతాలలో ఎలాంటి అంటు వ్యాధులు ప్రబలకుండా అలాగే వర్షాకాలంలో విష జ్వరాల బారిన పడకుండా చూసేందుకు గిరిజన ప్రాంతాలలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం గట్రావుపల్లిగ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపుకు సాలె గూడెం,సోనాపూర్, తుడుము గూడెం, కొత్త కుర్రెగడ్ కాలనీ పరిసర గిరిజన గ్రామాల ప్రజలు మెడికల్ క్యాంపుకు హాజరై వైద్య పరీక్షలు నిర్వహించుకొని వెళ్లాలని ఓరియంట్ సిమెంట్ కర్మాగారం అధికారులు కోరుతున్నారు.



# గర్భిణీ మహిళలకు ఉచితంగా 11,000 ఆర్థిక సాయం

**● మున్సిపాలిటి చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,సెప్టెంబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పి సి డబ్ల్యూ న్యూస్ తో మాట్లాడుతు గర్భిణీ స్త్రీలకు భారత ప్రభుత్వ మహిళా శాఖ ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన ( పి ఎం ఎం వి వై )పథకం అమలు చేస్తుంది. ఈ పథకం ద్వారా మహిళా గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు జన్మనిచ్చేవరకు పదకొండు వేయిల రూపాయలు మూడు విడుతలుగా ఆర్థిక సాయం చేసి, డీ బీ టీ ద్వారా మహిళా బ్యాంక్ అకౌంట్ లోకి పంపిస్తారని తెలిపారు. దరఖాస్తు పి ఎం ఎం వి వై వెబ్ సైట్ ద్వారా అప్లై చేసుకోవచ్చు అని అన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా క్యాత రాజు రమేష్ ఏకగ్రీవ ఎన్నిక



**మొగుళ్ళపల్లి, సెప్టెంబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాంబమూర్తి దేవాలయంలో 3 సెప్టెంబర్ 2024 మంగళవారం రోజున గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీ ఎన్నుకుని ఉత్సవకార్యక్రమం నిర్వహించేందుకు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భైరవబట్ల వెంకటేశ్వర శర్మ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా క్యాతరాజు రమేష్,ఉపాధ్యక్షులు దేవునూరి కుమార్, ప్రధాన కార్యదర్శి. వడ్లకొండ అశోక్, కోశాధికారి. ఎరభాటి మహేందర్, సహాయ కార్యదర్శి, బత్తిని రాజు,కార్యవర్గ సభ్యులు, వేణవంక నవీన్, క్యాతరాజు రజినీకాంత్, గుడిమల్ల రమేష్, వేణవంక ప్రసాద్, తంగళ్ళపల్లి వీరబ్రహ్మం, పోలంపల్లి శంకర్, కట్కూరి శ్రీధర్, నీరటి సంతోష్, దేవునూరి అశోక్, అన్నారపు కుమారస్వామి, వనం రాజశేఖర్, గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.


## నేడు టేకుమట్ల చలి వాగు బ్రిడ్జి ప్రారంభోత్సవం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్**



**టేకుమట్ల 3 సెప్టెంబర్ (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని టేకుమట్ల– రాఘవరెడ్డి పేట మధ్యలో గల చలివాగు బ్రిడ్జి పునర్నిర్మాణం పూర్తి అవ్వడంతో నేడు బ్రిడ్జి ప్రారంభోత్సవ జరుగుతుందని టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ తెలిపారు.ఈ యొక్క బ్రిడ్జి ప్రారంభోత్సవ కార్యక్రమానికి మన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రానున్న సందర్భంగా టేకుమట్ల మండలంలోని వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొనవలసిందిగా కావలసిందిగా కోరారు.

## ప్రమాదకరంగా వున్న విద్యుత్ స్తంభం



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరం లోని కోర్టు చౌరస్తా సమీపంలో విద్యుత్ స్తంభం విద్యుత్ తీగల తో ప్రమాదకరంగా ఉంది. విద్యుత్ స్తంభానికి మీటర్ ను అమర్చారు, విద్యుత్ మీటర్ తో పాటు ఫైబర్ నెట్ తీగలు, ఫీజులు, గృహ విద్యుత్ వైర్లు భారీగా ఉండి ప్రమాదకరంగా ఉంది. ప్రస్తుత వర్షాల కారణంగా రహదారి నుంచి నీరు పారి తే విద్యుత్ స్తంభం కింది భాగాన విద్యుత్ వైర్లు వేలాడి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు పట్టించుకో వడం లేదు. దీన్ని చూసిన వాహనదారులు విద్యుత్ శాఖపై మండిపడుతున్నారు.



# తెలంగాణ ఉద్యోగుల జేఏసీ పక్షాన వరద బాధితులకు 130 కోట్ల రూపాయలు

**● తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి ఒకరోజు మూలవేతనం ఇవ్వడానికి తీర్మానం చేయటం జరిగిందని టిసిటిఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వెల్లడి...**



**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజులు కురిసిన వర్షాల వలన వరదల వలన ప్రజలు ప్రాణాలు కోల్పోయినారు వేలకోట్ల లో ఆస్తి నష్టం జరిగింది రైతులు కూడా చాలా నష్టపోయారు ఇలాంటి పరిస్థితులలో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులుగా మన వంతు సహాయం అందజేయడం ఒక మానవత దృక్పథం దానిని వివాదం చేయవలసిన అవసరం లేదు అని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మన తెలంగాణ ఉద్యోగుల పక్షాన మనం ఇచ్చే సహాయం వారికి కొంత వరకు తీర్చిన వారవుతాం ప్రజలలో మన ఉద్యోగుల పట్ల కూడా గౌరవం పెరుగుతుంది దీనిని వివాదం ఎవరు చేయవద్దని ప్రతి ఒక్కరూ మన తెలంగాణ పేద ప్రజలకు రైతులకు అన్ని రకాలుగా వర్షాకాలంలో వరదలు రావడం వలన ఇండ్లు నిత్య వస్తువులు తొడుక్కోవడానికి ఉన్న బట్టలు వండుకొని తినడానికి ఉన్న ధాన్యం బియ్యం ప్రతి ఒక్కటి వరదల వలన కోల్పోయిన వారికి మన వంతు సహాయం చేసిన వారు వారవుతాం కనుక తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న అన్ని క్యాటగిరిలకు సంబంధించిన ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్లు కాంట్రాక్టు ఉద్యోగులు ప్రతి ఒక్కరూ ఇలాంటి సమయంలో వరదల వలన అన్ని రకాలుగా నష్టపోయిన వారికి మన వంతు కొంతవరకు ఆదుకున్న వారవుతారు కనుక ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా తెలంగాణ ఉద్యోగుల పక్షాన జెఎసి తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు స్వాగతించాలని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు తెలంగాణ రాష్ట్ర స్థాయి జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ జనరల్ సెక్రెటరీ ఏలూరి శ్రీనివాసరావు వారితోపాటు అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగ సంఘ నాయకులు కలిసి తీర్మానించిన తీర్మానానికి ప్రతి ఒక్క ఉద్యోగి సంపూర్ణముగా మద్దతు ఇవ్వవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఉద్యోగిపై ఉందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు ఈరోజు వరదలతో ప్రజలకు చాలా ఆస్తి నష్టం ప్రాణాల నష్టం వర్షం వరదలు రావటంతో ఉన్న ఇల్లు గుడిసె పండించిన పంటలు చేతికి అందే పంటలు అన్ని రకాలుగా రైతులు నష్టపోయినారు కనుక పంటలు పండించి మనకు మూడు పూటలు అన్నం పెట్టే రైతు ఇవ్వాలా నష్టపోయిన వారిని ఇలాంటి సమయంలో ఆదుకోవాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరి బాధ్యత అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు మంగళవారం రోజు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీష్ జనరల్ సెక్రటరీ ఏలూరు శ్రీనివాసరావు తీసుకున్న నిర్ణయానికి ప్రతి ఒక్క ఉద్యోగి సంతోషిస్తున్నారు తెలంగాణలో అన్ని శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన ఒకరోజు మూల వేతనం దాదాపుగా 130 కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధికి ఇవ్వడానికి తీర్మానించిన పత్రాన్ని ఈరోజు హైదరాబాద్ కేంద్ర టీఎన్జీవోస్ భవనములో విడుదల చేసినారని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈరోజు పత్రిక విలేకరుల సమావేశంలో తెలియజేసినారు.

## కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయికి వినతి పత్రాన్ని అందజేసిన పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ







**కరీంనగర్, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని కమాన్ దగ్గర గల స్కాలర్స్ హై స్కూల్ కార్యాలయాన్ని డ్రైనేజీ పైన ఆక్రమించి నిర్మించిన స్కాలర్స్ హై స్కూల్ కార్యాలయాన్ని తొలగించాలి పి డి ఎస్ యు డిమాండ్ ఈ సందర్భంగా పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంగిడి కుమార్, ముల్కల మారుతి మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాల నుండి స్కాలర్స్ హై స్కూల్స్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా వారి యొక్క పాఠశాల కార్యాలయాన్ని డ్రైనేజీ, రోడ్డుకు దగ్గర ఆక్రమించి కార్యాలయాన్ని నిర్మించి నడుస్తున్న వారి కార్యాలయాన్ని తొలగించాలి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్కాలర్స్ హై స్కూల్స్ పైన సంబంధించిన విద్యా శాఖ అధికారులు కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ సంబంధించిన ప్రభుత్వ ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము లేనియెడల స్కాలర్స్ హై స్కూల్ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి లోకి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపి ప్రశాంత్ రెడ్డినీ పరామర్శించిన ప్రముఖ ఆర్టిస్ట్ అంబాల ప్రభాకర్ (ప్రభు)

**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** కమలాపూర్ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి తండ్రి పింగిలి జగన్మోహన్ రెడ్డి పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న ప్రముఖ చిత్రకారుడు అంబాల ప్రభాకర్ (ప్రభు) మంగళవారం రోజు తమ నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇనుగాల సతీష్, మేకల శివ, ఇనుగాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా రాజకీయాలు మాని ప్రకృతి విపత్తు ద్వారా అల్లాడిపోతున్న ప్రజలకు సేవ చేయండి

**● జనసేవకురాలు సీతక్కను విమర్శ చేసే స్థాయి బిఆర్ఎస్ పార్టీకి లేదు**

**● జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులందరు సహాయక చర్యలలో పాల్గొని ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**● ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్**



**ములుగు జిల్లా, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులు గా కురుస్తున్న భీకర వర్షల కారణంగా జిల్లా లోని ప్రజలంతా అప్రమత్తం గా ఉండాలి ఇంకో రెండు రోజులు వర్షాలు వున్నాయ్ అని వాతావరణం శాఖ ప్రకటించినందున అందరూ కూడా తగు జాగ్రత్త లు పాటించి అత్యవసర పరిస్థితి లో తప్ప ఎవ్వరు కూడా బయటకు రావొద్దు అని మీ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి అని కోరుతూ వర్షాలతో ముప్పు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా ఎక్కడక్కడ గ్రామ నాయకులు మండల నాయకులు జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు సహాయక చర్యలలో పాల్గొని వారికీ అందుబాటులో ఉండాలి అని పిలుపునిస్తూ అదేవిధంగా ఫ్లడ్స్ వచ్చి జిల్లా లోని ప్రజలంత అవస్థ పడుతుంటే వారికీ చేదోడువాదోడుగా వుంటూ సహాయక చర్యలలో పాల్గొనాల్సింది పోయి ప్రతిక్షణం ఏప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ సమన్వయం తో ఇంతటి ఇబ్బందికర పరిస్థితి లో ఎలాంటి ప్రాణ నష్టం కలుగకుండా తగు సూచనలు ఇస్తూ జాగ్రత్తలు చెప్తూ అధికారులతో రివ్యూ మీటింగ్ల ద్వారా టేలికన్ఫిరెన్స్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్న మంత్రి సీతక్క పై బూద జల్లుడు రాజకీయ చేస్తున్నా బిఆర్ఎస్ పార్టీ నాయకుల్లారా సోషల్ మీడియా రాజకీయలు మార్చుకొని ప్రజలకు ప్రకృతి విపత్తు ద్వారా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సహాయక చర్యలలో పాల్గొనండి ఎలక్షన్ లు వచ్చినప్పుడు కాదు ఇలాంటి పరిస్థితి లో ప్రజల కష్టసుకల్లో ఉండాలి మా నాయకురాలు పై విమర్శ చేసే స్థాయి మీ బిఆర్ఎస్ పార్టీ కి లేదు ములుగు నియోజకవర్గ లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జాడ లేకపాయే ఓట్ల కోసం అధికారం కోసం రాజకీయం చేయడం కాదు ప్రజల కష్టసుకల్లో ఉండాలి అని సోషల్ మీడియా బురద రాజకీయం మార్చుకోని సహాయక చర్యలలో పాల్గొనండి అని తెలిపిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్

## వరద కాలువలు నిర్మాణానికి కృషి చేస్తా...ప్రణవ్

**● ప్రజలు అప్రమత్తంగా ఉండండి ప్రభుత్వం అండగా ఉంటుంది**

**● ప్రతి కాలనీలో మురికి కాలువ సమస్యలు ఉన్నాయి**



**జమ్మికుంట, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీతోపాటు, పిట్టల వాడ, అంబేద్కర్ కాలనీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏరియా లో,16 వ వార్డ్ ,మోతుల గూడెం, కాలనీ లో గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలతో నీట మునిగిన ఇండ్లను హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు వరద భాదితులు ప్రణవ్ కు తమ సమస్యలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం వర్షాలు వచ్చాయంటే ఇంట్లోకి నీళ్లు వచ్చి వస్తువులన్నీ తడిచిపోతున్నాయని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఎగువన ఉన్న మడిపల్లి, కొత్తపల్లి శ్రీరాముల పల్లి గ్రామాల నుండి వరద నీరు దిగువన ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీలోకి వస్తున్నాయని . గతంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు వచ్చి వరద కాలువ నిర్మిస్తామని హామీ ఇచ్చారు తప్ప ఇప్పటివరకు పనులను ప్రారంభించలేదని కాలనీవాసులు ప్రణవ్ కు మొరపెట్టుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందని, వరద కాలువలు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అందుబాటులో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు బాధితులకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు.వోడితల ప్రణవ్ వెంట మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# సుభాన్.. సుభాన్.. సుభాన్..

**● ఇప్పుడు ఈ వ్యక్తి పేరే అన్నిచోట్లా వినబడుతుంది..**



**ఖమ్మం జిల్లా, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మంలో ప్రకాష్ నగర్ బ్రిడ్జి మీద వరదల్లో చిక్కుకున్న 9 మందిని ఒక్కడే వెళ్ళి కాపాడిన సుభాన్ నువ్వే ఇప్పుడు రియల్ హీరో..అధికారులు, NDRF సిబ్బంది, హెలికాప్టర్లు, మంత్రులు చేయని పనిని సామాన్యుడివి ఒక జేసీబీ డ్రైవర్ వి నువ్వు ఒక్కడివే చేశావు.. విపత్తు లో ప్రాణాలను పణంగా పెట్టి ఒక్కడివే వెళ్ళి తొమ్మిది మందిని కాపాడావు నిజంగా నువ్వే నిజమైన హీరో.. నీలాంటి మనుషులు సమాజానికి చాలా అవసరం..ఖమ్మం ప్రజలు నిన్ను ఎప్పటికి మర్చిపోరు..పోతే ఒక్కడిని పోతా వస్తే వాళ్ళతో పదిమందిమి వస్తాం అంటూ నువ్ అ న్నటువంటి మాటలు అందరికీ స్ఫూర్తి..చిమ్మ చీకట్లో కబళించే ఆ పెను వరద ముప్పులో పడి వెళ్ళి ఆ 9 మంది ప్రాణాలకు దిక్చూచి అయ్యావ్..వారి కుటుంబాలకు దేవుడివయ్యావ్..ప్రజలందరికీ ఆదర్శమయ్యావ్..

# నందూరి రామ్మోహన్ రావు సంస్మరణ సభ



**జవహర్ నగర్, సెప్టెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత సైన్స్ ను ప్రజలకు సరళమైన భాషలో అందించిన నందూరి రామ్మోహన్ రావు 13వ వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ 3 9 2024 ఉదయం 11 గంటలకు కమలానగర్ ఆఫీసులో జరిగింది. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ముందుగా శ్రీ నందూరి రామ్మోహన్ రావు చిత్రపటానికి స్ఫూర్తి గ్రూపు నాయకులు జి శివరామకృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ ప్రజల భాషలో అచ్చమైన తెలుగులో అందరికీ అర్థమయ్యే విధంగా మానవుని పరిణామ క్రమాన్ని నరావతారం అనే పుస్తకం ద్వారా, విశ్వ పరిణామ క్రమాన్ని విశ్వరూపం పుస్తకం ద్వారా ప్రజలకు అందించారని చెప్పారు. ప్రముఖ విజ్ఞాన వేత్త జయప్రకాష్ మాట్లాడుతూ నందూరి రామ్మోహన్ రావు పత్రికా సంపాదకులుగా పత్రికల్లో పనిచేశారు. ఆయన అనేక ఇంగ్లీష్ పుస్తకాలను తెలుగులో అనువదించి తెలుగు ప్రజలకు, ప్రపంచాన్ని మన ముందరుంచారని చెప్పారు. విశ్వరూపం నరవతారం లాంటి పుస్తకాలు ఆ తర్వాత విశ్వ దర్శనం రెండు భాగాలుగా రాసారని చెప్పారు. ప్రపంచ తాత్విక ధోరణులు, భారతీయ తాత్విక చింతనను వివరంగా రాశారని చెప్పారు. ఆయన రాసిన అనేక నవలలో పాటు రాజు పేద నవల మూడు భాషల్లో సినిమాలుగా వచ్చాయని చెప్పారు. వారు సాహిత్య రంగానికి చేసిన సేవలు ఎంతో అమూల్యమైనవి చెప్పారు. స్ఫూర్తి గ్రూపు సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటానికి ముందు జాతీయ భావాలతో ఉన్న ఆంధ్ర పత్రిక సంపాదకత్వం నార్ల వెంకటేశ్వర రావు తర్వాత నందూరి రామ్మోహన్ రావు స్వీకరించారని చెప్పారు. అనంతరం సభికులందరూ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. కేకే ఉన్నికృష్ణన్, ఎం శ్రీనివాస్, శ్రీనివాసరావు, గౌసియా, శోభ, శ్రీమన్నారాయణ, జయ ప్రకాష్, ఋషి, రుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల కట్టడికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**• జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కె. ప్రమోద్**



**పెద్దపల్లి జిల్లా,సెప్టెంబర్ 03:(పిసిడబ్ల్యూ న్యూస్):**పెద్దపల్లి జిల్లాలో బారీ వర్షాలు పడుతున్నందు వలన వివిద సీజనల్ వ్యాదులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు వ్యక్తిగత ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి, డా. కె. ప్రమోద్ కుమార్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాల ప్రబావం వలన వరదలు వచ్చుచున్నందున త్రాగునీరు కలుషితం అయ్యె అవకాశం ఉన్నందున కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని, నిల్వ ఉంచిన ఆహారాలను స్వీకరించవద్దని, బజారులో లబించే తినుబండారాలను తినవద్దని అవి కలుషితం అయ్యే అవకాశం ఉన్నదని అన్నారు. కలుషిత నీరు, కలుషిత ఆహారం తీసుకుంటే నీళ్ళ విరోచనాలు మరియు టైఫాయిడ్ లాంటి వ్యాదులు ప్రబలే అవకాశం ఉన్నది అని అన్నారు. వర్షాల అనంతరం నీటి నిల్వలలో దోమలు గుడ్లు పెట్టడం వలన దోమలు పెరిగి కీటక జనిత వ్యాదులైన చికున్ గున్యా, డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాదులు ప్రబలే అవకాశం ఉన్నందున ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలు అనగా కొబ్బరి చిప్పలు, నీటి సీసాలు, నీటి గోళాలు మొదలగు నీటి నిల్వ ఉండే పాత్రలలో దోమల లార్వాలు పెరుగుతున్నయా చూసి అట్టి నీటిని తొలగించాలి అని అన్నారు.అదేవిధంగా డెంగ్యూ వ్యాధి కలిగించే దోమలు పగటిపూట కుట్టును కావున ప్రజలు, వారి పిల్లలు పూర్తిగా శరీర భాగాలను కప్పి ఉంచే దుస్తులను ధరింప చేయాలని, ఇంటి వద్ద ఉండే గుబురైన పిచ్చి మొక్కలను తొలగించాలని అని అన్నారు. సాయంత్రం చీకటి పడే సమయం ఇంటిలోకి దోమలు రాకుండా తలుపులు, కిటికీలు మూసి ఉంచుకునేటట్టు చూడాలి అని అన్నారు. గ్రామాలలో ఏ ఎన్ ఎం లు, ఆశ కార్యకర్తలు జ్వరం సర్వే, లార్వాలు నిల్వయుండు నీటి ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టినప్పుడు వారకి ప్రజలు సహకారించాలని కోరారు. వారానికి ఒకసారి విదిగా డ్రైడే పాటించాలని అని అన్నారు. జ్వరాలు, నీళ్ళవిరోచనాలు, ఇతరత్రా సీజనల్ ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు సమీప ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించాలని అని కోరారు.ం

# కురునెల్లి వెంకటేక్కు తెలంగాణ ఏసీయన్ పెయింట్స్ బెస్ట్ అవార్డు ప్రదానం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,సెప్టెంబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఏసియన్ పెయింట్స్ కలర్ వారు ప్రతి యేటా నిర్వహించే బెస్ట్ అవార్డ్స్ ఈ సంవత్సరం 2024 అవార్డు ప్రధానోత్సవం తాజ్ కృష్ణ హోటల్లో నిర్వహించారు. ఈ అవార్డు కు కురునెల్లి వెంకటేష్ 2023 సంవత్సరం నుండి తెలంగాణ ఏషియన్ పెయింట్ కాంట్రాక్టర్ గా పనిచేయటం మొదలు పెట్టి విస్తృతంగా అజెంట్స్ కు, కస్టమర్స్ కు మోటివేషన్ చేయడం సేల్స్ అధికంగా పెరుగడం తో 2024 సం గాను నాకు తెలంగాణ ఏసీయన్ పెయింట్స్ రీజినల్ మేనేజర్ తో తెలంగాణ ఏసీయన్ పెయింట్ బెస్ట్ కాంట్రాక్టగా గుర్తించి అవార్డు ప్రదానం,షాల్వతో సన్మానం తాజ్ కృష్ణ హోటల్ ల్లో జరుగడం నా జీవితం లో మరిచి పోలేని రోజు ఇది రాసిపెట్టు కుంటాను అని పి సి డబ్ల్యూ న్యూస్ తో తన సంతోషాన్ని పంచుకున్నారు, ఈ సందర్భంగా తోటి ఏషియన్ పెయింట్స్ కాంట్రాక్టర్స్, ఫ్రెండ్స్ ఇంజనీర్స్, బిల్డర్స్ కురునెల్లి వెంకట్ కు అభినందనలు తెలియజేశారు.




# భూ సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**• పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, సెప్టెంబర్ 03:(పిసిడబ్ల్యూ న్యూస్):**సింగరేణి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి ఆర్జి1, ఆర్జి 2, ఆర్జి 3 పరిధిలో పెండింగ్ భూ సేకరణపై అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సింగరేణి ఆర్జి 1,ఆర్జి 2, ఆర్జి 3 పరిధిలోని పెండింగ్ భూ సేకరణకు సంబంధించి ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.రామగిరి మంథని రామగుండం మండలాల్లోని భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారుఆర్, ఆర్ ప్రక్రియ పూర్తి చేసిన బాధితులు ఇండ్ల ఖాళీ చేసేలా చూడాలని , అవసరమైన వారికి డిఫాల్ట్ నోటీసు జారీ చేయాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య ,మంథని ఆర్డీఓ హనుమా నాయక్,సింగరేణి,రెవెన్యూ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వావిలాల రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం

**• హైదరాబాదు నుండి తొర్రూర్కు వస్తున్న పల్లె వెలుగు బస్సును ఢీ కొట్టిన లారి బస్సు ప్రయాణికులు ముగ్గురు మృతి**



**తొరూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** తొరూర్ డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు( టీఎస్ 26టి 0152). హైదరాబాదు నుండి జనగాం, పాలకుర్తి,మీదుగా తొర్రూర్ కు వస్తున్న క్రమంలో పాలకుర్తి మండలం వావిలాల, మల్లంపల్లి మధ్యలో సబ్ స్టేషన్ మూలమలుపు వద్ద లారీ అతివేగంగా వచ్చి ఢీ కొట్టింది. బస్సులో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులు అక్కడికి అక్కడే మృతి చెందారు. మృత్యులు తోరూర్ మండలం టీక్య తండాకు చెందిన దంపతులు జటోత్ బుజ్జి(45). జాటోత్ ఇమని. పాలకుర్తి కేంద్రానికి చెందిన నసీమ( 45), ముగ్గురు మృతి చెందారు. బస్సులోని మరో ముగ్గురు వారి పరిస్థితి విషమం కాగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా గాయపడిన వారిని పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు నెమ్మదిగా వెళ్తున్నప్పటికీ లారీ అతివేగంగా వచ్చి ఢీకొన్నదని మూలమలుపు వద్ద డ్రైవర్ నాలుగు సార్లు మోగించాడని బస్సు నెమ్మదిగా వెళుతున్న క్రమంలోఅది గమనించకుండా లారీ ఢీ కొట్టిందని బస్సులోని కండక్టర్ ఎండి రషీదా తెలియపరిచారు.

# పోషణ మహ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలి

**• స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**

**పెద్దపల్లి, సెప్టెంబర్ 03:(పిసిడబ్ల్యూ న్యూస్):**పోషన్ మహ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో 7వ రాష్ట్రీయ పోషణ మాసం (పోషణ మాహ్-2024)కార్యక్రమాలను ప్రారంభిస్తూ, ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.పోషణ్ మాసం కార్యక్రమం వివరాలు, షెడ్యూల్ గురించి పోషణ అభియాన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్ వివరించడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, పోషణ మాసం అనేది దేశవ్యాప్తంగా పోషకాహారంపై అవగాహన కల్పించడం , పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు బాల్య స్థితిలో ఉన్న యువతుల పోషక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చేపడుతున్న ఒక గొప్ప కార్యక్రమని అన్నారు.పోషణ మాసం కార్యక్రమాలు సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు జరగనున్నాయని తెలిపారు.ఈ ఏడాది పోషణ మాసం ప్రత్యేకంగా గ్రోత్ వృద్ధి మానిటరింగ్, రక్తహీనత నివారణ, అనుబంధ ఆహారం,సాంకేతికత ఉపయోగంలి వంటి అంశాలపై దృష్టి సారించనుంది.పోషణ్ మాసం కార్యక్రమాల నిర్వహణ కోసం జిల్లా, ప్రాజెక్ట్, మరియు అంగన్వాడీ కేంద్ర స్థాయిల్లో వివిధ కార్యకలాపాలు నిర్వహించబడతాయని, ఇందులో అనేక డిపార్ట్మెంట్లు కలిసి పని చేస్తూ, అవగాహన కార్యక్రమాలు, రక్తహీనత పరీక్షలు, క్రమపద్ధతిలో ఆహారం పంపిణీ, ఇతర ఆరోగ్యకరమైన చర్యలను అమలు చేయనున్నాయని, ప్రతి శాఖ ఈ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని, అందరూ కలసికట్టుగా పనిచేసి పోషణ మాసాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.సొంత భవనాలలో న్యూట్రి గార్డెన్ పెంపొందించాలని అదేవిధంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మెంబర్స్ని ఇన్వాల్వ్ చేస్తూ పోషణ మహ్-24 ఆక్టివిటీస్ కమ్యూనిటీ లెవెల్ లో ఒక పండగ వాతావరణంగా జరపాలని తెలిపారు.జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ మాట్లాడుతూ ఈ పోషణ్ మహ్ కార్యక్రమం అంగన్వాడి సెంటర్ లెవెల్, ప్రాజెక్ట్ లెవెల్ లో ఇచ్చిన షెడ్యూలు ప్రతి ఒక్కరూ పాటించాలని, హోమ్ విజిట్స్ కూడా పగడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో,పెద్దపల్లి సిడిపిఓ కవిత,రామగుండం సిడిపిఓ అలేఖ్య, మంథని సిడిపిఓ పుష్పలత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, ఆల్ సూపర్వైజర్స్, పోషణ అభియాన్ స్టాఫ్ పాల్గొన్నారు.



# పోలీస్ వ్యవస్థ నిజాయితీకి ఉండాలి

**- భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు సూచన**





**టేకుమట్ల, సెప్టెంబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** పోలీస్ వ్యవస్థ ఏలాంటి వారికి మనం తగ్గకుండా నిజాయితీగా పనిచేయాలని, నిజాయితీగా ఉండాలని భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు అన్నారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు భూపాలపల్లి సబ్ డివిజన్ డిఎస్పి సంపత్ రావు టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు ఈ సంవత్సరంలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ ప్రతి అంశంలో నిజాయితీగా ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఎస్సై ప్రసాద్ ను మరియు సిబ్బంది పనితీరును అభినందించారు.

# సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడి గా రెండోసారి ఏకగ్రీవం

**- అధ్యక్షుడిగా కొమురవెల్లి భాస్కర్ ఎన్నిక**



**సుల్తానాబాద్:సెప్టెంబర్ 03:(పిసిడబ్ల్యూ న్యూస్):** సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా రెండవసారి కొమురవెల్లి భాస్కర్, గౌరవ ఆధ్యక్షుడిగా కొమురవెల్లి రామ్మూర్తి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్ లో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా భాస్కర్ తో పాటు సెక్రటరీగా తొడుపునూరి రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా కొమురవెల్లి (కేబి) శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు గా బాదం వాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి వ్యవహరించారు.ఈ కార్యక్రమం లో వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి, పల్ల శ్రీనివాస్, ఎల్లంకి రాజన్న , శివనత్రి ప్రసాద్, అల్లంకి హరీష్ ,రామిడి హాసిని తో పాటు పలువురు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.

# పెద్దపల్లి ఎమ్మెల్యేను కలిసిన ఫోటోగ్రాఫర్ సంఘం నాయకులు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 03:(పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ ను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫోటో భవన నిర్మాణానికి తాను ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే నిధులు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్ కుమార్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు యెల్ల రాజు,జిల్లా నాయకులు బీట్ల రమేష్,సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, నవీన్,శివ,కళ్యాణ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న పోలీసులు

**- గుంపుల మానేరు బ్రిడ్జి సమస్య పరిష్కారం**

**- రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి**





**ఓదెల:సెప్టెంబర్ 03:(పిసిడబ్ల్యూ న్యూస్):**పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లో ని గుంపుల-తనుగుల గ్రామాలను కలుపుతూ మానేరు నదిపై నిర్మించిన రోడ్డు బ్రిడ్జి పై నిర్మించిన రక్షణ గోడ ఒకచోట దారి మధ్యలో రెండు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు కూలిపోయింది.నిత్యం రద్దీగా ఉండే ఈ బ్రిడ్జిపై రక్షణ ఏర్పాట్లలో నిర్లక్ష్యం తగదని ప్రజలు అధికారులకు విన్నవించినా ఎవరూ స్పందించలేదు. నాయకులు సైతం ఎవరూ రక్షణ చర్యలు చేపట్టలేదు. అయితే సోమవారం రోజున వరదల కారణంగా శ్రీరాంపూర్ లో వ్యక్తులు గల్లంతైన విషయంపై ఆరా తీయడానికి వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ మానేరు బ్రిడ్జిని పరిశీలించి వెంటనే రక్షణ గోడ నిర్మించాలని ఆదేశించగా స్థానిక పోలీసులు ఆగమేఘాలపై స్పందించి పని పూర్తి చేశారు. పోలీసులు చొరవ తీసుకొని బ్రిడ్జిపై రక్షణ గోడ నిర్మించడంపై ప్రజలు వారిని ప్రశంసిసున్నారు. ఇన్నాళ్లు అధికారులు, నాయకులు పెడచెవిన పెట్టిన రక్షణ గోడ వ్యవహారాన్ని పోలీస్ కమిషనర్ చొరవ తీసుకొని పరిష్కరించడంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు మానవత్వంతో స్పందించిన తీరులో అధికారులు, నాయకులు కృషిచేసి అద్వాన్న స్థితికి చేరిన గుంపుల ఇందుర్తి రోడ్డును సైతం బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పెద్ద వంగర రోడ్డు మరమ్మత్తుల పనులు పూర్తి వెల్లడించిన అధికారులు

**- వాహనదారులు ఆర్టీసీ బస్సులు ఇలా వెళ్లే అవకాశం ఏర్పడింది**



**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** గత నాలుగు రోజులకు కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాలలో రహదారులు కొట్టుకుపోయి వాహనదారులకు అనేక అవస్థలు పడటమే కాకుండా టి జి ఎస్ ఆర్ టి సి బస్సులు కూడా రద్దు అయిన సంఘటనలో ఉన్నాయి. ముఖ్యంగా తొర్రూర్ రోడ్ నుం డి హైదరాబాదుకు వెళ్లాల్సిన ప్రధాన రహదారిలో పెద్ద వంగర పోలీస్ స్టేషన్ ప్రాంతంలో గల వంతెన నిర్మాణం కోసం పోసిన బైపాస్ రోడ్డు కొట్టుకుపోవడంతో గత నాలుగు రోజుల నుండి హైదరాబాదుకు వెళ్లాల్సిన బస్సులను దారి మళ్లించి నడిపిస్తూ ఉన్నారు. పెద్ద వంగర పోలీస్ స్టేషన్ ప్రాంతంలో గల మట్టి రోడ్డును మంగళవారం సాయంత్రం వాహనాల రాకపోకలకు సిద్ధం చేసినట్లు అధికారులు ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు.

## గోపాల్రావుపేటలో దుకాణ సముదాయలలో దొంగతనం

**- దొంగల బెడదతో గ్రామస్తులు భయాందోళనలో**




**రామడుగు,సెప్టెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో సోమవారం అర్ధరాత్రి రెండు దుకాణ సముదాయాలలో చోరీ జరిగింది.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో వెంకటేశ్వర మెకానిక్ సెంటర్ వెంకటేశ్వర ఇంజనీరింగ్ వర్క్స్ దుకాణాల యజమా నులు రోజులాగే రాత్రి 8 గంటల వరకు షాపును నిర్వహించి తాళం వేసి ఇంటికి వెళ్ళిపోయారు..తిరిగి మంగళవారం ఉదయం షాప్ యజమానులు వచ్చి చూసేసరికి షెటర్ను గడ్డపారతో ధ్వంసం చేసి తాళం పగలగొట్టినఆనవాళ్లు ఉన్నాయి.. షాపు తెరిచి చూసేసరికిఅశోక్ అనే వ్యక్తి షాప్ లోకౌంటర్లో ఉన్న15వేల రూపాయలుమరో షాపు యజమాని శంకరయ్యకౌంటర్లో ఉన్న2000 రూపాయలు మాయమయ్యాయి.. దీంతో వెంటనే యజమానులు 100కు సమాచారం అందించారు.. దీంతో వెంటనే పోలీసులు వచ్చివిచారణ చేపట్టారు.

# వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**• ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన**

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు**





**పెద్దపల్లి, సెప్టెంబర్ 03:(పిసిడబ్ల్యూ న్యూస్):**పెద్దపల్లి జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు తెలిపారు.మంగళవారం రోజున రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష,మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లతో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుమాట్లాడుతూ ఎగువ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుకుండలా మారుతుందని, ముంపు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు సామర్థ్యం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తీరును పరిశీలించి, ప్రజలను అప్రమత్తం చేస్తూ,అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఎస్ ఆర్ ఎస్ పి,కడెం ప్రాజెక్టుల నుండి పెద్దఎత్తున వరద ప్రవాహం ఎల్లంపల్లి కి రావడంతో 33 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు వరద వచ్చే నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని , రెవెన్యూ పోలీస్ మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్, జితేందర్ సింగ్ నగర్ పేదలకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లని పంపిణీ చేయాలి..

**• ఆర్‌పిఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవి కుమార్**






**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ బాలసముద్రం 1066సర్వే నెంబర్ లో గత 40 ఏళ్లుగా నివాసముంటున్న స్థానిక పేదలకే అక్కడ నిర్మించిన డబు ల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే మంజూరు చేయాలని రిపబ్లికన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బాలసముద్రం లోని జితేందర్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్, వర్షాలు కురుస్తున్న సందర్భంగా సందర్శనలో భాగంగా వారి యొక్క పరిస్థితులని అడిగి తెలుసుకొని, అనంతరం ఆర్పిఐ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ మాట్లాడుతూ.. గత నలభై ఏళ్ల కిందటపాములు తేళ్లతో సావాసం చేశారని ఎండ వాన చలిలో అక్కడే జీవించారని చెప్పారు 1066 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిని నాటి మంత్రి హైగ్రివాచారి ఆక్రమించుకుంటే ఆనాటి నుండి స్థానిక ప్రజలు కాపాడి ఆ భూమిని ప్రభుత్వ పరం చేశారని గుర్తు చేశారు. అట్టి భూమిలో 40ఏండ్లుగా నివాసముంటున్న దళిత గిరిజన పేదలను పలు సందర్భాల్లో అధికారులు అనేక సర్వేలు చేసి అక్కడే పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని చెప్పిన వాగ్దానాలను ఆయన గుర్తు చేశారు.12 మంది వీఆర్వోలు ఐదుగురు ఆర్ ఐ లు తహశిల్దార్ లు సర్వేలు నిర్వహించి 594 మంది కుటుంబాలు స్థానిక నివాసం ఉంటున్నట్లు పలు సందర్భాల్లో పేర్కొన్నారని చెప్పారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ గత ముఖ్యమంత్రి కేసీఆర్ అక్కడి పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేపడుతామని, గుడిసె లేని నగరంగా వరంగల్ నగరాన్ని తీర్చిదిద్దామని చెప్పి పదేళ్లు గడిచిన ఏ ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ కేటాయించలేదన్నారు ప్రజా పాలన పేరిట ఎనిమిది నెలల కిందట ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో జరిగిన అవినీతిని ప్రశ్నించింది, కానీ ఆ డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో అర్హులైన నిరుపేదలకు కేటాయింపు చేయడంలో నిర్లక్ష్యాన్ని వర్షాలు కురుస్తున్న ప్రతి సమయంలో అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అయినా వారికి ఇవ్వకుండా వర్షం కురుస్తున్న సమయంలో బుక్కెడు బువ్వ పెడుతూ కాలయాపన చేస్తూ ప్రారంభం చేస్తామని దాటవేస్తూన్నారని ఆరోపించారు. అక్కడి స్థలంలో నిర్మించబడిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో వేరే ప్రాంతాల వారికి ఇవ్వటం కోసం కుట్రలు జరుగుతున్నాయని అలాంటి వివక్ష పాటిస్తే ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించారు హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎన్నికలకు ముందు అక్కడ అర్హులైన నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని చెప్పాడని కానీ ఆయన ప్రస్తుతం మీరంతా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నారా? అని ప్రశ్నిస్తున్నాడని, తమ వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు తమకు ఇవ్వకుండా ఎవరికి ఇస్తారని తమకు మాత్రమే 40 సంవత్సరాలుగా ఆ భూమిపై హక్కులు ఉన్నాయని చెప్పారు కేవలం 120 మందిని గుర్తించి 594మందిని అనర్హులుగా ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అక్కడి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలందరికీ తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2022 నాటికే పూరి గుడిసె లేని దేశంగా మారుస్తానని మోడీ చెప్పిన వాగ్దానం నీటి మూటగా మారిందన్నారు ప్రతి వ్యక్తి ఆత్మగౌరవంతో తలెత్తుకొని బ్రతకడానికి భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 21 పొందుపరచబడిందని చెప్పారు పేదల ప్రాథమిక అవసరాలను పాలకవర్గాలు గుర్తించకపోవడం వల్లే నీడ కోసం పేదలు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారని చెప్పారు . ప్రభుత్వం చేయాల్సిన పనులను ప్రజలే తమ నీడ కోసం ఉద్యమిస్తున్నారని చెప్పారు బాలసముద్రం 1066 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో స్థానిక పేదలకే తక్షణమే ఇండ్లు మంజూరు చేసి వారందరికీ తమ సొంత గూటికి చేరుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని హనుమకొండ ఎమ్మెల్యే తక్షణమే చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆస్ట్రేలియాలో పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వీడియో కాల్లో మాట్లాడి మాటను నిలబెట్టుకోవాలని ఇప్పటికైనా అధికారులతో మాట్లాడి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కాలనీ వాసులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారుఆర్.పి.ఐ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సరి కొమ్ముల స్నేహలత తో పాటు స్థానిక ప్రజలు గద్దెపాటి లవ కుమార్, శోభ, శిల్ప, మనమ్మ ఐలమ్మ, సింహాద్రి, సాయి కృష్ణ వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**• పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ**

**• పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు**



**పెద్దపల్లి, సెప్టెంబర్ 03: (పిసిడబ్ల్యూ న్యూస్):**పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలో మంగళవారం రోజున మండల కేంద్రంలో వరద తాకిడికి బిల్ కలెక్టర్ చెప్పాల పవన్ కునారం గ్రామంలో చెరువులో పడి మృతి చెందిన మత్స్యకారుడు గోస్కుల కుమార్ మృతి చెందగా ఎంపి గడ్డం వంశీకృష్ణా తో కలిసి మృతుల కుటుంబాలను పరామర్శించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 5 లక్షల ఎక్స్ గ్రేషియ ప్రకటించడంతో ప్రభుత్వ ద్వారా ఆర్థిక సహాయం కింద రూపాయలు 5 లక్షలు మృతుని తల్లి స్వరూప కి కుమార్ కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయల చెక్కులను పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ తో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు గారుఅనంతరం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి తమవంతుగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ రాష్ట్రంలో వరదల కారణంగా పంట భూములు, ఇండ్లు, ఇతర విపత్తులు జరిగిన సీఎం రేవంత్ రెడ్డి తో పాటు వారి మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించి స్వయంగా విపత్తులు జరిగిన చోటికి పోయి వారి బాధలు తెలుసుకుంటున్నారని అన్నారు. వారు కూడా పవన్ వరద తాకిటికి మృతి చెందిన రోజే మిర్జంపేట, కొత్తపల్లి, తదితర గ్రామాలను సందర్శించి గ్రామస్తుల బాధలు తెలుసుకోవడం జరిగింది అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ వరదను రాజకీయం చేస్తుంది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల అధికారంలో ఉండగా పంటలు నష్టపోయిన ప్రాణాలు పోయిన ఎవరికీ ఒక్క రూపాయి ఇయ్యలేదు అన్నారు. బిఆర్ఎస్ చౌకబారు ప్రకటనలు మానుకోవాలని ఆయన అన్నారు. వరద తాకిడికి ఖమ్మం జిల్లా అతలాకుతుల మైతే మా మంత్రులతో పాటు సీఎం రేవంత్ రెడ్డి అక్కడే పడుకొని వారి సమస్యలను తెలుసుకుంటున్నారు అన్నారు. వరదల విపత్తుకు ప్రాణాలు నష్టపోతే గత ప్రభుత్వంలో నాలుగు లక్షలు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షలు పెంచింది అన్నారు. ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలకు వ్యవసాయ భూములలో ఇసుక మీటలు వేసిన పొలాలు, పత్తులు నష్టం జరుగుతే సంబంధిత వ్యవసాయ అధికారుల ద్వారా సర్వే చేయించి ఎకరాకు పదివేల ఆర్థిక సహాయం ఇవ్వనున్నట్లు తెలిపారు. విపత్తులతో ప్రాణాలు పోతే పశువులకు యాభై వేలు, గొర్రెలు మేకలకు ఐదు వేలు ప్రభుత్వం ఇస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తూ అధికారంలోకి వచ్చి సంవత్సరం కాకముందే ప్రజాదరణ పొందుతున్న ఈ ప్రభుత్వాన్ని చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేనితనముతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లు... ప్రయాణపు పాట్లు






**పరకాల, సెప్టెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణం లోని పలు వార్డులలో గుంతలతో కూడుకున్న రోడ్లమీద ప్రయాణం చేయాలంటే వాహనదారులు వణికి పోతున్నారు. ఒక వార్డు నుంచి ఇంకో వార్డుకు పోవాలన్న వాహనదారులు జంకుతున్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో కాలనీకి వెళ్లే రోడ్లు మోకాలి లోతు గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణమంటేనే వాహనదారులకు ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. ప్రతిరోజూ వందల మంది వాహనదారులు ఈ రోడ్లపై ప్రయాణం చేస్తుంటారు. రోడ్డుపై గుంతలు తప్పించబోయి చాలామంది ప్రమాదం బారిన పడుతున్నారు. మరికొందరు రోడ్ల మీద ప్రయాణం చేసి ప్రమాద బారినపడడం పరిపాటిగా మారింది. రోడ్డు ప్రయాణం చేయాలంటే గంటలకు కొద్ది సమయం పడుతుంది. దీని పరిస్థితి బట్టి రోడ్లు ఏ దుస్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయినా అధికారుల్లో చలనం లేదని, మీ చావు మీరు చావండి అన్నట్లు వ్యవహరిస్తూ రోడ్డు మరమ్మ తులను పట్టించుకొనేవారే కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణించే ప్రజలు రోడ్డు దుస్థితిని తలచుకుంటూ అధికారులు, ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని, గుంతలను పూడ్చివేయడమే కాదు.. పర్మినెంట్ గా సిసి రోడ్లు వేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కాలనీవాసులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# మానవత్వం చాటుకున్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు..

**• వరద బాధితుల సహాయార్థం భారీగా రూ.130 కోట్ల విరాళం**

**• సహాయనిధిలో జమచేసిన పత్రాలు ముఖ్యమంత్రికి అందజేత**

**హైదరాబాద్, సెప్టెంబర్ 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారీ వర్షాలు, వరదల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులంతా ఉదారత చాటుకున్నారు. వరద బాధితుల కోసం ఉద్యోగులంతా కలిసి తమ ఒకరోజు మూల వేతనం రూ.130 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులు ఈరోజు మహబూబాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ మేరకు సతకాలతో కూడిన అంగీకార పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులందరినీ అభినందించారు. "వరద బాధితుల కోసం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు మూలవేతనాన్ని అందించడం వారి మానవత్వానికి ఒక ప్రతీక. మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాను. త్వరలోనే మీ ఉద్యోగ జేఏసీలతో సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమవుతాను" అని సీఎం తెలిపారు. తెలంగాణ ప్రజలు విపత్తులో ఉన్న సమయంలో ఉద్యోగులంతా కలిసి సీఎం సహాయ నిధికి రూ.130 కోట్లు విరాళం ఇవ్వడం గొప్ప విషయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఉద్యోగులు అందరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు.



# హైడ్రా కమిషనర్‌కు మరో కీలక బాధ్యతను అప్పగించే యోచనలో తెలంగాణ సర్కార్..!

**హైదరాబాద్,సెప్టెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను తొలగించడం, చెరువులను రక్షించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)ను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఈ సంస్థకు కమిషనర్‌గా ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్ ఉన్నారు. ఇప్పుడు ఆయనకు మరో కీలక బాధ్యతను అప్పగించే యోచనలో తెలంగాణ సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. హెచ్ఎండీఏ పరిధిలోని చెరువుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన లేక్స్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మన్‌గా రంగనాథ్‌ను నియమిస్తారని సమాచారం. కాగా, ఇప్పటి వరకు ఈ బాధ్యతలను హెచ్ఎండీఏ కమిషనర్ నిర్వహిస్తున్నారు.



హెచ్ఎండీఏలోని ఏడు జిల్లాల పరిధిలో చెరువుల పరిరక్షణను కూడా హైడ్రా కిందకు తేవడం ద్వారా ఆక్రమణలకు గురి కాకుండా చూడొచ్చు అనేది ప్రభుత్వం ఆలోచన. ఇందులో భాగంగా హైడ్రాతో పాటు చెరువుల పరిరక్షణ కమిటీ బాధ్యతలను కూడా రంగనాథ్‌కే అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై త్వరలోనే ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల్లోని చెరువుల సర్వే, ఎఫ్‌టీఎల్ నిర్ధారణ, నోటిఫికేషన్ వెంటనే పూర్తి చేయాలని కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఆదేశించారు.

---

# ఖమ్మం వరద బీభత్సానికి అసలు కారణమిదే

- వివరాల్లోకి వెళ్తే వరద నీరు వెళ్లేదారి లేకనే
- అధికారుల తప్పిదాలు, అక్రమార్కుల అత్యాశ,
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో భవంతుల కట్టడాలు,
- డ్రెయినేజీలు, మూసి నిర్మాణాలు, రోడ్లపైకి ర్యాంపులు,
- నాలాలు మూసేసి నిర్మాణాలు

**ఖమ్మం,సెప్టెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):**నిన్న మొన్నటివరకు సుందరీకరణకు మారుపేరుగా ఉన్న ఖమ్మం నగరం ఒక్కరాత్రిలోనే మురికి కూపంగా మారింది. రెండు తెలుగురాష్ట్రాల రాకపోకలకు కేంద్రబిందువుగా ఉన్న జిల్లా కేంద్రం ఒక్కరోజు కురిసిన వర్షానికే జలదిగ్బంధం అయింది. నగర పాలక సంస్థ పరిధిలోని ఒకటి,రెండు డివిజన్లు మినహా మిగిలిన అన్నీ ప్రాంతాల్లో మోకాళ్లలోతు నీళ్లు నిలిచి జనజీవనం స్తంభించింది. అయితే ఖమ్మం అర్బన్ పరిధిలో శనివారం కురిసిన వర్షం కంటే కూడా పెద్దఎత్తున వర్షపాతం నమోదైన సంఘటనలు బోలెడున్నాయి. కానీ ఆయా సమయాల్లో ఎన్నడూ లేనివిధంగా నగర పాలక సంస్థ పరిధిలోని పదులకొద్దీ డివిజన్లు ముంపునకు ఎందుకు గురవుతున్నాయనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మున్నేరు బ్రిడ్జిలపై నుంచి నీళ్లు పొంగేస్థాయిలో వరద రావడం ఇది నాలుగోసారి కాగా, ఆ నాలుగుసార్లు కూడా ఇదే రకమైన పరిస్థితులు నెలకొనడంతోపాటు యేటికేడు వరద ముప్పు తీవ్రతరమవుతున్నట్టుగా తెలుస్తోంది. కాగా గతంలో అంతకుమించిన వర్షాలు పడిన సమయంలో కొద్దీగొప్ప నష్టం ఉన్నప్పటికీ ఇంతటిస్థాయిలో జననివాసాలు ముంపునకు గురవడం గడిచిన రెండేళ్ల కాలంగానే జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. **వరద వెళ్లేదారిలేకనే ముంపు...**ప్రస్తుతం కురిసిన వర్షాలతో ఖమ్మం నగరం అతలాకుతలమైన పరిస్థితులు నెలకొన్నాయి. వాస్తవానికి మున్నేరుకు వరద పెరిగిన సమయంలో మున్నేరు నదీ ప్రవాహానికి సమీపంలో ఉన్న ప్రాంతాలు మాత్రమే ప్రభావితమయ్యేవి. కానీ గతేడాది వర్షాలు కురిసిన సమయంలో ఖమ్మం నగరంలోని మరికొన్ని ప్రాంతాలకు వరద నీరు చేరుకుని ఇళ్లల్లో నీళ్లు నిలిచిపోయాయి. కాగా శనివారం కురిసిన వర్షాలకు మాత్రం ఖమ్మం నగరం మొత్తం వరదనీటితో నిండిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మున్నేరు నదీ ప్రవాహానికి చేరువలో ఉన్న దానవాయిగూడెం, రామన్నపేట, మోతీనగర్, వెంకటేశ్వరనగర్, రంగనాయకులగుట్ట, ప్రకాష్‌నగర్, బొక్కలగడ్డ, పద్మావతినగర్ ప్రాంతాలు పూర్తిగా నీటమునిగిపోయాయి. ఆయా ప్రాంతాల్లో రెండు,మూడు ఫ్లోర్లు ఇళ్లు మొత్తం కనిపించని పరిస్థితి ఏర్పడింది. **ఇదే అసలు కారణం...** వాటన్నింటికీ కారణంగా మున్నేరు తీవ్రంగా ప్రవహించడంతో వరదనీరు కలిసే అవకాశం లేని కారణాన్ని కొందరు చెబుతున్నప్పటికీ.. ఎగువనుంచి ఎగబాకిన వరదనీరు వెళ్లేదారిలేకపోవడంతో దిగువన ఉన్న ప్రాంతాలన్నీ ముంపునకు గురయ్యాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రఘునాథపాలెం నుంచి బల్లేపల్లి, పాండురంగాపురం, అమరావతినగర్, విద్యానగర్ నుంచి వచ్చే వరదనీరు మొత్తం ఖానాపురం చెరువుమీదుగా లకారం మీదుగా మున్నేరులో కలవాల్సి ఉంటుంది. మిగిలిన ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు సైతం ఇదేరీతిలో బయటకు వెళ్లాల్సి ఉంటుంది. కానీ




ప్రస్తుతం ఆ దారులన్నీ మూసివేసిన కారణంగా ఎక్కడి నీరు అక్కడే నిలిచి ఇళ్లకు ఎగబాకినట్టు తెలుస్తోంది. అయితే ఇంతటిస్థాయిలో నష్టం జరగడానికి కారణం సుందరీకరణ పేరుతో పార్కులు ఏర్పాటు చేసి వరద వెళ్లేందుకు దారిలేకుండా అడ్డుకట్ట వేయడం కూడా కారణమేనంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. **బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్‌లలో నిర్మాణాలు..**మున్నేరు నది, ఖానాపురం, లకారం వంటి చెరువులు, ఆయా చెరువులకు అనుసంధానంగా చైన్‌లింక్ కాల్వల పరిధిలో ఎలాంటి భూములున్నా సరే వాటికి సంబంధించి క్రయ విక్రయాలు సాగకూడదు. ఆయా ప్రాంతాల్లో వెంచర్లకు, ప్లాట్లకు సంబంధించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి అనుమతులు నిషేధం. కానీ సాధారణ భూములకు మాదిరే అన్నీ రకాల పనులు సాగించారు. అక్కడ ఎలాంటి నిర్మాణాలు జరగకుండా అడ్డుకోవాల్సిన అధికారులు భూముల రిజిస్ట్రేషన్ల నుంచి మొదలుకుని ఇళ్ల నిర్మాణాలు వాటికి అనుమతులు సైతం మంజూరుచేశారు. ఆయా అక్రమ నిర్మాణాల కారణంగా ఇలాంటి వరదలు వచ్చినప్పుడు ఆయా ఇళ్లకు నీరు పోటెత్తడం పరిపాటిగా మారిందన్న విమర్శలు లేకపోలేదు. **డ్రెయినేజీలు మూసేసి...** మున్నేరు పరివాహక ప్రాంతంలోని బఫర్‌జోన్‌లో ఎఫ్‌టీఎల్‌లలో జోరుగా భవంతులు నిర్మాణాలు జరగ్గా నగరంలో సైతం అదేరీతిలో కాల్వలను కబ్జాచేసి మరీ నిర్మాణాలు చేపట్టారు. భారీ ఎత్తున అపార్ట్‌మెంట్లు నిర్మించారు. పలు అపార్ట్‌మెంట్లలో అండర్‌గ్రౌండ్ పేరుతో లోపలికి వెళ్లిన వరదనీరు బయటకు వెళ్లే అవకాశం లేకుండా సెల్లార్లు నిర్మించారు. డ్రెయినేజీలను ఆక్రమించి రోడ్లపైకి నిర్మాణాలు చేశారు. పెద్ద ఎత్తున ర్యాంపులు వేసి డ్రెయినేజీలు మూసేశారు. కొన్ని ప్రాంతాల్లో అయితే మాస్టర్‌ప్లాన్‌లో బఫర్‌జోన్‌లో ఉన్న స్థలాలకు సైతం లోకేషన్లు మార్చి అనుమతులు మంజూరు చేసిన సంఘటనలు ఖమ్మం కార్పొరేషన్‌లో ఉన్నాయి. ఇవన్నీ ఇలా ఉండటంతోపాటు మిగిలిన వరదనీరు సైతం బయటకు వెళ్లేందుకు మార్గం లేక కట్టలు కట్టిన కారణంగా ఆయా డివిజన్లలో నీళ్లు నిలిచిపోయినట్టుగా తెలుస్తోంది. **నిద్రలు లేకుండా...**ఫలితంగానే మంత్రుల నుంచి మొదలుకుని జిల్లాస్థాయి ఉన్నతాధికారులు సైతం నిద్రలు లేకుండా శ్రమించాల్సిన పరిస్థితులు ఏర్పడిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో వరదలు వచ్చిన సమయంలోనే వీటిపై దృష్టిసారిస్తే ప్రస్తుతం ఇంతటిస్థాయిలో నష్టం ఉండేదికాదన్న వాదన వినిపిస్తుంది. ఒక్క రాత్రి కురిసిన వర్షానికే ఖమ్మం నగరం పరిస్థితి ఇలా తయారైతే మున్ముందు భారీ ఎత్తున వర్షాలు పడితే ఎంతటి స్థాయిలో నష్టం జరుగుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

**బురదమయమైన బతుకులు...**మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలకు ఏటా కన్నీటి కష్టాలు తప్పడం లేదు. భారీ వర్షాలు వరదల సమయంలో ముంచుకొస్తున్న ముప్పు గురిం చి అధికార యంత్రాంగంతో పాటుగా తాము ఓట్లేసి గెలిపించిన ప్రజా ప్రతినిధులు కూడా కనీసం పది నిమిషాల ముందు కూడా సమాచారం ఇవ్వలేదని బాధితులు కన్నీరు పెట్టారు. ఆకస్మికంగా ఇంటిని చుట్టు ముట్టిన వరదతో పిల్లలతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఇంటి నుంచి బయ పడ్డామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం కూడా వరద వచ్చినా ఇంత స్థాయిలో నష్టం జరగ లేదన్నారు. మున్నేరు వర ద ప్రభావిత ప్రాంతాలని సోమవారం సందర్శించిన విలేకరులతో బాధితులు తమ బాధలను పంచుకున్నారు. వరద సమాచారం ఇవ్వలేదు మోకాటి సుగుణ. మున్నేరుకు వరద వస్తుందని కనీస సమాచారం ఇవ్వలేదు. ఒక్కసారి గా వరద ఇంటిని చుట్టూ ముట్టటంతో కట్టుబట్టలతో ఇంటో నుంచి బయ టపడ్డాం. ఇంట్లో ఉన్న వస్తువులు వరదలో కొట్టుకు పోయాయి. తిండి గింజలు బురదలో కలిశాయి. కారంగుల కౌసల్యఒక్కసారిగా వరద రావటంతో ఇంట్లోని వస్తువులతో పాటు ఇంటి పైన రేకులు నీటిలో కొట్టుకుపోయాయి. బియ్యం, పప్పులు బురదలో కలిశాయి. మీమంతా కట్టుబట్టలతో మిగిలాం. రూ. 4లక్షల వరకు నష్టపోయాం. ఇంటి రేకులు కొట్టుకుపోవటంతో రోడ్డుపైనే ఉంటున్నాం. చంటి బిడ్డతో బయపడ్డాం వకజాల గోపికఆకస్మికంగా వచ్చిన వరదలతో నెల రోజుల చింటి బిడ్డతో ఇంట్లో నుంచి బయటపడ్డాం. దండెం మీద దుస్తులు ఇంట్లోని సామగ్రి వరదలో కొట్టుకుపోయాయి. ఇద్దరు పిల్లలతో పునరావాస కేంద్రంలో తలదాచుకున్నాం. ఇంట్లో మాకేం మిగలలేదు. పిల్లలే మిగిలారు యూ. యేసుకుమారిమా ఇంట్లో నా భర్త నేను మా ఇద్దరు పిల్లలే మిగిలాం. ఇంట్లో నుంచి వరద ప్రవహించడంతో ఏమీ మిగల లేదు. ఇద్దరు పిల్లలను తీసుకొని పునరవాస కేంద్రంలో నేను ఉన్నా. నా భర్త మా ఇంట్లో చేరిన బురదను శుభ్రం చేసేందుకు వెళ్లారు. రూ. 5లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. దిక్కులేని పక్షులమయ్యాం. పరికపల్లి ఈరమ్మ. మున్నేరు వరదతో నేను నా కూతురు ఆమె ఇద్దరు ఆడపిల్లలు దిక్కు లేని పక్షులమయ్యాం.. భర్తలేని నా కూతురు కూలి పనులు చేసుకుంటూ ఇద్దరు ఆడపిల్లలను చదివిస్తోంది. వరద వస్తోందని గమనించే లోపే వరద చుట్టుముట్టింది. కట్టుబట్టలతో బయటికొంచ్చాం. ఇంట్లోని వస్తువులన్నీ పనికిరాకుండా పోయాయి. పిల్లల పుస్తకాలు కూడా పోయాయి. మూడు కుటుంబాలను ముంచేసిందిఅఫ్జల్ ఒక మాయలా వరద వచ్చి మూడు కుటుంబాలను ముంచేసింది. కూలి పనులు చేసుకొని పొట్ట పోసుకునే నేను నా ఇద్దరు కుమారులు ఒకే ఇంట్లో వేర్వేలు గదుల్లో ఉంటున్నాం. వరద మమ్మల్ని రోడ్డున పడేసింది. ఇంట్లోని సామగ్రి, బియ్యం పనికిరాకుండా పోయాయి. మాకు ఏ ఆధారమూ లేదు. మా పరిస్థితి ఏంటో అర్థం కావటం లేదు. కట్టుబట్టలు కన్నీళ్లే మిగిలాయి : ఎస్‌కే మన్నీమున్నేటి వరద మా కష్టార్జితాన్ని నీళ్ల పాలు చేసింది. కష్టించి కూడబెట్టుకున్న సామగ్రి నీటిపాలైంది. మంచాలు, ఫ్రిజ్, టీవీలు ఎందుకూ పనికి రాకుడా పోయాయి. కట్టుబట్టలతో మిగిలాం. అని బాధితులు కన్నీరు పెట్టుకున్నారు..

## రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్షిప్ పోటీలో సత్తా చాటిన జవహర్ నగర్ నివాసి చిరంజీవిని

### - సత్కరించిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్

**జవహర్ నగర్, సెప్టెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రం స్థాయి వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్షిప్ పోటీలు శనివారం భూదాన్ పోచంపల్లి మండలం జూలూరు గ్రామం లో ప్రారంభమ



య్యాయి. పోటీలను అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు శృతి ప్రారంభించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. టోర్నమెంట్లో జూనియర్ విభాగం లో గోల్డ్ మోడల్ సీనియర్ విభాగంలో సిల్వర్ మెడల్ సంపాదించుకున్న మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ వాసి చిరంజీవిని మేయ ర్ శాంతి కోటేష్ గౌడ్ శాలువాతో సత్కరించి అభినందించారు. యువతకు క్రీడల్లో రాణించి, ఎన్నో పథకాలు సాధించాలని వారు కోరారు.

## ఇలాంటి అవస్థలు ఎవరికీ రావద్దు

- ప్రజల ప్రాణాల కోసం సమయాన్ని వృధా చేయని కొత్తగూడ ఎస్ఐని అభినందిస్తున్న ప్రజలు
- మీ సేవకు ఎంత మంది చేతులెత్తి మొక్కిన తక్కువేనే సార్



**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** మిమ్ముల కన్న తల్లిదండ్రులు ఎంతో పుణ్యాత్ములుఅయి ఉండాలి. ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో ఎంతటి కష్టాన్నయినా భరిస్తూ ప్రజల కోసం మీరు కష్టపడే తీరును చూస్తూన్న తీరు ప్రతి ఒక్కరూ హృదయాలను కలిసి వేస్తుంది అనడానికి మీరేనిదర్శనం సార్. తెలంగాణలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లడంతో గస్తీ కాస్తూ విరామం లేకుండా విరామ సమయంలో కూడా రోడ్డు పక్కన ఉన్న కల్వర్టులపై కూర్చుని భోజనం చేస్తున్న మీ తీరును చూసి ప్రతి ఒక్కరు చెలించి పోవాల్సిందే. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఎస్ఐ కుశ కుమార్ చేస్తున్న కృషి ఇది.

## ఈ జిల్లాల్లో రెండురోజులు భారీ వర్షాలు.. హెచ్చరించిన ఐఎండీ



**హైదరాబాద్,సెప్టెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. రుతుపవన ద్రోణి జైసల్మేర్, ఉదయ్‌పూర్ అల్పపీడనం కేంద్రంగా.. పశ్చిమ విదర్భ, రామగుండం, కళింగపట్నం, ఆగ్నేయ దిశగా తూర్పు బంగాళా ఖాతం మీదుగా వెళ్తుందని, సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల నుంచి 5.8 కిలోమీటర్ల మధ్య ఉపరితల ఆవర్తనం కొనసాగు తుందని.. కోస్తాంధ్ర, యానాం వరకు విస్తరించి ఉందని తెలిపింది. గురువారం వరకు పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం తెలంగాణలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జనగాం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలుపడే ఛాన్స్ ఉందని చెప్పింది. బుధవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వానలుపడే సూచనలున్నాయని పేర్కొంది.

## కాంగ్రెస్ గూండాల దాడిలో బీఆర్ఎస్ కార్యకర్తకు గాయాలు.. పరామర్శించిన హరీశ్‌రావు

**ఖమ్మం,సెప్టెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ గూండాలు దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు సంతోష్ రెడ్డి కాలు విరిగింది. దీంతో అతన్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఖమ్మం మమత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సంతోష్ రెడ్డిని హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శించారు. సంతోష్ రెడ్డికి హరీశ్‌రావు ధైర్యం చెప్పారు. అన్ని విధాలా అండగా ఉంటామని సంతోష్ రెడ్డిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఖమ్మంలో సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన ఓ వృద్ధుడి తలను కాంగ్రెస్ అల్లరి మూకలు పగులగొట్టారు. అతనికి తీవ్ర రక్తస్రావం కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఇక కర్రలతో కాంగ్రెస్ కార్యకర్తలు చెలరేగిపోయారు. బీఆర్ఎస్ నేతల కార్లపై కర్రలతో దాడులకు పాల్పడి అద్దాలను ధ్వంసం చేశారు. ఈ ఘటనలకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

